విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

ఆదివారం 14 సెప్టెంబరు 2025 8 పేజీలు

ప్రభుత్వ ప్రాధాన్యాలపై ప్రత్యేక దృష్టి

- జవాబుదారితనంతో పని చేయాలి
- గ్రీవెన్స్ అర్జీలపై ప్రత్యేక దృష్టి
- కలెక్టర్‌గా రాజాబాబు బాధ్యతలు
- అధికారులతో ప్రత్యేక సమావేశం
- కలెక్టర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన అధికారులు, నాయకులు, ప్రజా సంఘాల నేతలు

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి, నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో సాధించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు అధికారులను ఆదేశించారు. శనివారం ప్రకాశం జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కలెక్టర్ పి. రాజాబాబు, జిల్లా అధికారులతో సమావేశమై పరిచయం చేసుకుంటూ, ఆయా శాఖల ఆధ్వర్యంలో అమలు చేస్తున్న ప్రాధాన్యత కార్యక్రమాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి, నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో సాధించేందుకు సంబంధిత శాఖల జిల్లా అధికారులు కృషి చేయాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు జవాబుదారీతనంతో నిజాయితీతో, బాధ్యతతో విధులను నిర్వర్తించాలని, ఆదేశించా రు. ముఖ్యంగా అర్జీలను సంబంధిత శాఖల అధికారులు వ్యక్తిగత బాధ్యత తీసుకుని జవాబుదారీతనంతో అర్జీదారులకు సంతృప్తికరమైన పరిష్కారం చూపాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఆ దిశగా అధికారులు పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. పరిష్కారం కాని సమస్య అంటూ ఉండదని, ఆ సమస్య పై ప్రత్యేక దృష్టి సారించి సమగ్రంగా పరిశీలన చేసి వాటి పరిష్కార మార్గాలు, సమస్య మూలలు తెలుసుకుని పరిష్కార దిశగా అడుగులు వేయాలని కలెక్టర్, అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా శాఖల వారీగా ఆయా శాఖలకు సంబంధించిన వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్‌కు, అధికారులు సమగ్రంగా వివరించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్. ఆర్. గోపాలకృష్ణ, డీఆర్వో బి. చిన ఓబులేసు, ఒంగోలు ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, కనిగిరి ఆర్డిఓ కేశవర్ధన్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా నూతన ఎస్పీగా హర్షవర్ధన్‌రాజు

-విజయనగరం జిల్లాకు ఏఆర్ దామోదర్ బదిలీ

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : ప్రకాశం జిల్లా నూతన ఎస్పీగా హర్షవర్ధన్‌రాజు నియమితులయ్యారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని పలు జిల్లాలకు ఎస్పీలను బదిలీ చేస్తూ ఉత్తర్వులను జారీ చేసింది. దీనిలో భాగంగా తిరుపతి జిల్లా ఎస్పీగా పనిచేస్తున్న హర్షవర్ధన్‌రాజును ప్రకాశం జిల్లా కు నియమించగా, ఇప్పటి వరకు జిల్లా పనిచేసిన ఏఆర్ దామోదర్‌ను విజయనగరం జిల్లాకు బదిలీ చేశారు. గత రెండు రోజుల క్రితం జిల్లా కలెక్టర్‌ను బదిలీ చేసిన ప్రభుత్వం ఇప్పుడు జిల్లా ఎస్పీలను కూడా బదిలీ చేశారు. ఇక నుండి ప్రకాశం జిల్లాలో నూతనంగా నియమితులైన కలెక్టర్, ఎస్పీ పనిచేయనున్నారు. తిరుపతి జిల్లా ఎస్పీగా పనిచేస్తూ ప్రకాశం జిల్లా ఎస్పిగా వచ్చిన హర్షవర్ధన్‌రాజు స్వగ్రామం కావలి. 2013 బ్యాచ్‌కు చెందిన హర్షవర్ధన్‌రాజు అనంతపురం జిల్లాలో పీటీసీలో పనిచేశారు. తదనంతరం విజయవాడ డీసీపీగా కొన్ని రోజులు పనిచేసిన హర్షవర్ధన్‌రాజు అన్నమయ్య,కడప, తిరుపతి ఎస్పీగా పనిచేశారు. కొన్ని రోజుల పాటు సీఐడీలో పనిచేశారు. తిరుపతిలో పనిచేసిన ఏడాది కాలంలో అక్రమ గంజాయి రవాణా, రేషన్ దందాపై ఉక్కుపాదం మోపారు. ట్రాఫిక్ నియంత్రణలో తనదైన ముద్ర చాటుకున్నారు. తిరుపతిలో పనిచేసిన ఏడాది కాలంలో సమర్ధవంతంగా పనిచేశారు. ప్రస్తుతం జిల్లా ఎస్పీగా నియమితులయ్యారు. ఇప్పటి వరకు జిల్లా ఎస్పిగా పనిచేసిన ఏఆర్ దామోదర్ విజయనగరం జిల్లా ఎస్పిగా బదిలీపై వెళ్లారు. గత 14 నెలలుగా ప్రకాశం జిల్లాలో పనిచేసిన దామోదర్ సమర్ధవంతంగా విధులు నిర్వహించారు. ఎక్కడా ఎలాంటి విమర్శలకు తావు లేకుండా పాలనలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. దామోదర్ కూడా అక్రమ గంజాయి విషయంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. రాష్ట్రంలో సంచలనమైన పలు కేసులను కూడా విచారణ అధికారిగా కూడా పనిచేశారు. ప్రకాశం జిల్లాలో తనకుంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దామోదర్‌ను బదిలీపై విజయనగరంకు వెళ్లనున్నారు.

శనగ పంట రైతులను ఆదుకోవాలి

ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె వీరారెడ్డి డిమాండ్

విశాలాంధ్ర -ఒంగోలు : రాష్ట్ర ప్రభుత్వం శనగ పంటకు బోనస్ ఇచ్చి కొనుగోలు చేయించాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె వీరారెడ్డి డిమాండ్ చేశారు. ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో శనగ పంటను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు జరిపించి రైతులను ఆదుకోవాలని శనివారం ఒంగోలులోని మల్లయ్య లింగం భవన్ లో రైతు సంఘాల సంయుక్త సమావేశం ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వడ్డే హనుమారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె వీరారెడ్డి మాట్లాడుతూ గడచిన రెండు సంవత్సరాలుగా శనగ పంట వేసిన రైతాంగం ధరలు లేక పంట మొత్తం కోల్డ్ స్టోరేజీలోనే నిల్వ చేశారు. పంట పండించడానికి తెచ్చిన అప్పులు తీర్చలేక మరలా వ్యవసాయం చేయటానికి అప్పుల పుట్టక రైతాంగం అవస్థలు పడుతున్నారు. నాలుగు మాసాల క్రితం క్వింటా శనగలు రూ. 10వేలు వ్యాపారులు కొనుగోలు చేయడానికి ముందుకు వచ్చారు. రెండు మూడు రోజులు మాత్రమే ఆ ధరలకు కొనుగోలు చేసి మరల రూ. 6వేలు కు ధరలను దించేశారన్నారు. కేంద్ర ప్రభుత్వం శనగల దిగుమతిపై గతంలో ఉన్న 30 శాతం సుంకాన్ని ఎత్తివేయడం ద్వారా ఇతర దేశాల నుంచి దేశంలోకి ముఖ్యంగా ఆస్ట్రేలియా లాంటి దేశం నుంచి లక్షల టన్నుల శనగలు దిగుమతి అయ్యాయి. తద్వారా దేశీయ రైతాంగం తీవ్ర నష్టాల పాలయ్యారన్నారు.. కేంద్ర ప్రభుత్వం రైతుల ప్రయోజనాలను గాలికి వదిలి వ్యాపారులకు

మిగతా 2 లో ...

బాపట్ల జిల్లా ఎస్పీగా ఉమామహేశ్వర్

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్ల జిల్లా నూతన ఎస్పీగా ఉమామహేశ్వర్‌ను నియమిస్తూ డీజీపీ హరీష్ గుప్తా ఆదేశాలు జారీ చేశారు.బాపట్ల జిల్లా ఎస్పీగా ఇప్పటి వరకు పని చేసిన తుషార్ డూడి చిత్తూరు జిల్లాకు బదిలీ చేశారు.బాపట్ల జిల్లా ఏర్పడిన అనంతరం మూడో ఎస్పీగా ఉమామహేశ్వర్ బాధ్యతలు చేపట్టనున్నారు.పలు విభాగాల్లో పని చేసిన ఉమామహేశ్వర్ డీఎస్పీ స్థాయి నుంచి ఎస్పీగా అంచలంచలుగా పదోన్నతి పొందారు.

ఎస్పీగా ఉమామహేశ్వర్‌కు తొలి పోస్టింగ్ బాపట్ల జిల్లా కావటం విశేషం.

ప్రభుత్వ పథకాలను పకడ్బందీగా అమలు చేస్తాం

- బాపట్ల జిల్లా కలెక్టర్‌గా వాసుదేవ వినోద్ కుమార్ బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర - బాపట్ల : రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వాసుదేవ వినోద్ కుమార్ పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు శనివారం బాపట్ల జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ బాపట్ల జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టడం జరిగిందని,అంతకు ముందు అనంతపురం జిల్లాలో 18 నెలల పాటు జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వహించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అములు పరిచే సంక్షేమ పథకాలు పకడబందీగా అములు చేయడం జరుగుతుందన్నారు.ప్రజలకు కావలసిన ప్రతి సౌకర్యాన్ని చేసే దిశగా కృషి చేస్తామని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశాలు హాల్స్, రెవెన్యూ శాఖ పరిధిలో పలు విభాగాలు, సిపిఓ, ఎన్ఐసీ, ల్యాండ్, రికార్డ్స్, ఆర్‌డిఓ కార్యాలయాలు, కలెక్టరేట్ ఆవరణలోని పరిసరాలు పరిశీలించి అధికారులకు సిబ్బందికి పలు చూచనలు జారీ చేశారు. అంతకుముందు కలెక్టరేట్‌కు చేరుకున్న కలెక్టర్‌కి జిల్లా రెవెన్యూ అధికారి,ఇంచార్జి జాయింట్ కలెక్టర్ గంగాధర్ గౌడు,కలెక్టరేట్ ఏ ఓ.మల్లిఖార్జునరావు, వేదపండితులు పూర్ణకుంభం స్వాగతం పలికారు. జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించి అనంతరం వివిధ శాఖల జిల్లా అధికారులు,బాపట్ల,చీరాల ఎమ్మెల్యేలు నరేంద్ర వర్మ, కొండయ్య కలెక్టర్‌ని మర్యాద పూర్వకంగా కలసి బొకేలు అందజేశారు.

శనగ పంట రైతులను ఆదుకోవాలి

మొదటి పేజీ తరువాయి

లాభాలు తెచ్చే విధంగా దిగుమతి సుంకాలు ఎత్తివేయటం తీవ్ర అన్యాయమని వీరారెడ్డి మండిపడ్డారు. ఇదేమి న్యాయమని అడగలేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం మిన్నకుండిపోయింది. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలకు మాత్రమే కొనుగోలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్నది. డాక్టర్ స్వామినాథన్ కమిటీ సిఫారసులు కనుగుణంగా క్వింటా సెనగలు రూ. 10 కి కొనుగోలు చేస్తేనే రైతు నష్టపోకుండా ఉంటాడని, కావున రాష్ట్ర ప్రభుత్వం అదనంగా బోనస్ ప్రకటించి రైతుల పంటను కొనుగోలు చేసి ఆదుకోవాలని కోరారు. ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు హనుమారెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఆదుకుంటామని చెప్పున్నా ఏ తప్పు ఆచరణలో రైతులకు అండగా నిలబడటం లేదు. రైతుల వద్ద ఉన్న పంటను మొత్తం కొనుగోలు జరిపే వరకు రైతులకు అండగా నిలబడి సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని అన్నారు. సమావేశం చర్చించి సెనగ పంట పండించే గ్రామాల్లో ప్రచార కార్యక్రమం నిర్వహించి మండల కేంద్రాలలో ఎమ్మార్వోలకి విజ్ఞాపన పత్రాలు ఇవ్వాలని తీర్మానించింది. ఈ రైతు సంఘాల నాయకులు దేవరపల్లి సుబ్బారెడ్డి, బి సుబ్బారావు, మహేష్, టీవీ శేషయ్య, సిహెచ్ వాసు, ఆంజనేయులు, లెనిన్‌లు పాల్గొన్నారు.

ప్రజలను మోసం చేస్తున్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వం

విశాలాంధ్ర-పామూరు రూరల్ : ఎన్నికల ముందు అబద్ధపు ప్రచారాలతో అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజల ను మోసం చేస్తుందని వైసీపీ మండల అధ్యక్షులు గంగాసాని హుస్సేన్ రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం మండలం లోని బుక్కాపురం బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హుస్సేన్ రెడ్డి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి 15 నెలలు అయినప్పటికీ సూపర్ సిక్స్ పథకాలను పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. గట్ల విజయ భాస్కర్ రెడ్డి, శ్రీరామ్ శ్రీనివాసులు, ముడిమేలపు ఆనందరెడ్డి, గాయకవాడ సుభాషిణి,పందిటి వెంకట లక్ష్మీ, సూరిపోగు మాల్యాద్రి, మొరబోయిన రాధాకృష్ణ, మట్టే అంకబాబు, పిన్నెబోయిన శ్రీ రాములు, కాకు గంగయ్య, గోను శ్రీను, మొరబోయిన పండు,కుర్ర నాగరాజు బైరబోయిన చెంగళ రావు,చింతం సుధాకర్, చింతం బాల నాగయ్య, పిన్నెబోయిన నరసింహులు, చింతం రవి,చింతం నరసింహులు, చింతం మోహన రావు,చింతం వెంకటేశ్వర్లు, కంచర్ల గురవయ్య, పిన్నెబోయిన ఓబయ్య, మొరబోయిన శ్రీనివాసులు,బైరబోయిన కృష్ణయ్య, పందిటి గురవయ్య, చింతం మేఘనాథ్ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు కార్మికులను రెగ్యులరైజ్ చేయాలి

విశాలాంధ్ర-సిఎస్ పురం : విద్యుత్ సంస్థల దీర్ఘకాలికంగా నెలకొన్న అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలని విద్యుత్ జేఏసీ నాయకులు సి హెచ్ హరికృష్ణ, కే రవి తదితరులు డిమాండ్ చేశారు విద్యుత్తు కార్మిక సమస్యలపై అవగాహన కల్పించేందుకు సి.ఎస్.పురం సెక్షన్లో శనివారం విద్యుత్ జేఏసీ నేతలు సి హెచ్ హరికృష్ణ,కె రవి పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికులను శాశ్వతం చేయాలని, వారికి నేరుగా డిపార్ట్మెంట్ ద్వారా జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర జేఏసీ ఇచ్చిన సమ్మె నోటీసు ప్రకారం ఈనెల 15,16న నల్ల బ్యాడ్జీలతో నిరసన, 17,18న భోజన విరామ సమయంలో ధర్నాలు, 19,20న జిల్లా కేంద్రంలో రిలే నిరాహార దీక్షలు, 22న కలెక్టర్ కార్యాలయం వద్ద శాంతియుత ర్యాలీ నిర్వహించి వినతి పత్రం అందజేస్తామని నేతలు వెల్లడించారు.విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఎనర్జీ అసిస్టెంట్లను రెగ్యులరైజ్ చేయాలని, డిపార్ట్మెంట్ ఉద్యోగులతో సమాన వేతనాలు చెల్లించాలని స్పష్టం చేశారు. విద్యుత్తు కార్మికుడికి అపరిమిత హెల్త్ కార్డులు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ కార్మికులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా జేఏసీ నేతలు సి హెచ్ హరికృష్ణ, డివిజనల్ అధ్యక్షులు ఎల్ ఎస్ ఎస్ అనిల్ కుమార్, గూడూరి కరుణాకర్, సీనియర్ నాయకులు పి మల్లయ్య, కనిగిరి డివిజన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జి. కృష్ణ కుమార్, జి రమేష్, నాగభూషణం, అరుణ్ కుమార్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

యూరియా పంపిణీ పకడ్బందీగా జరగాలి

కలెక్టర్ వి.వినోద్ కుమార్

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పకడ్బందీగా యూరియాను పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ వి.వినోద్ కుమార్ పేర్కొన్నారు. శనివారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఆర్డీఓలు,మండల తహశీల్దార్లు,యంపిడిఓ లు,మండల వ్యవసాయ అధికారులతో జిల్లాలో రైతులకు యూరియా పంపిణీపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియా పకడ్బందీగా పంపిణీ జరగాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్,జిల్లా వ్యవసాయ అధికారులు చెప్పిన విధంగా మండల వ్యవసాయ అధికారులు సోమవారం నుండి ఆదివారం వరకు ఎంత యూరియా అవసరముందో ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. మండల వ్యవసాయ అధికారులు గత సంవత్సరంలో జిల్లాలో శనివారం నాటికి ఎన్ని ఎకరాలలో పంటలు వేశారు. ఇప్పుడు ఎన్ని ఎకరాలలో పంటలు వేశారని నిర్ధారణ చేసుకోవాలని ఆదేశించారు. మండల వ్యవసాయ అధికారులు యూరియా ఎంత వచ్చింది,ఎంత రైతు కేంద్రాలకు పంపించమని ప్రతి రోజు రిజిస్టర్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ఏ మండలం రైతులు వ్యవసాయం చేస్తుకుంటున్నారో ఆ మండలంలోనే రైతులకు యూరియా పంపిణీ చేయాల్సిన బాధ్యత మండల వ్యవసాయ అధికారులదేనని సూచించారు. మండలంలో ఎన్ని ఎకరాలు పంటలు పెట్టారో అన్ని ఎకరాలకు మాత్రమే యూరియా పంపిణీ చేయాలని, మండలాలలో ఇప్పటి వరకు ఎంత యూరియా పంపిణీ చేశారు. ఇంకా ఎంత అవసరము అవుతుందని అంచనాలు చేసుకోవాలన్నారు. ఏ మండలానికి ఎంత అవసరవుందో అంతేఇవ్వడం జరుగుతుందన్నారు. ఎరువుల కొరత,అధిక ధరలు ఉంటే కంట్రోల్ రూమ్ 8247040131 నెంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదులు చేసేలా రైతులకు అవగాహన కలిగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి యూరియా పంపిణీ కేంద్రం వద్ద గ్రామ వ్యవసాయ అధికారి వీఆర్వో లేదా వీఆర్ఏ,ఒక పోలీస్ అధికారి ఉండి రైతులకు ఎలా పంపిణీ జరుగుతుందని పరిశీలించాలన్నారు. రైతు కేంద్రం వద్ద ఉన్న వీఆర్ఓ,వీఆర్ఏ,గ్రామ వ్యవసాయ అధికారి యూరియాకు వచ్చే రైతులు ఎన్ని ఎకరాల్లో పంటలు పెట్టారు వారికి ఎంత అవసరమవుతుందో వంటి వివరాలను తీసుకో వాలన్నారు. జాయింట్ టాస్క్ ఫోర్స్ కమిటీ ప్రతిరోజు రైతు కేంద్రాలను పరిశీలించాలన్నారు. యూరియా పంపిణీలో ఎలాంటి సమస్యలు వస్తాయని ముందుగానే గుర్తించి సమస్యలు వస్తే వాటిని ఎలా పరిష్కరించాలని దానిపై దృష్టి సంబంధిత అధికారులు దృష్టి పెట్టాలన్నారు .యూరియా పంపిణీలో ఏమైనా ఇబ్బందులు సమస్యలు ఉంటే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఏడిఏ వ్యవసాయ అధికారిణి అన్నపూర్ణ,జిల్లా మార్కెఫెడ్ డియం కరుణశ్రీ తదితరులు పాల్గొన్నారు.

అద్దంకి వైసీపీ సమన్వయకర్తగా అశోక్ కుమార్

విశాలాంధ్ర - సంతమాగులూరు : అద్దంకిలో వైఎస్సా ర్‌సీపీ పార్టీని బలోపే తం చేసేందుకు అధిష్టానం పావులు కదుపుతోంది. అందులో భాగంగా అద్దంకి నియోజకవర్గానికి డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్‌ను సమన్వ యకర్తగా నియమించింది. పార్టీ అధినేత వైఎస్ జగన్ ఆదేశాల మేరకు ఈ నియామకం జరిగిందని సమా చారం. ఇప్పటి వరకు పాణెం చిన్న హనిమిరెడ్డి ఇన్‌ఛార్జ్‌గా కొనసాగారు. ఈ నేపథ్యంలో యువ డాక్టర్‌కు బాధ్యతలు అప్పగించడం రాజకీయంగా చర్చనీ యాంశమైంది. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా కొత్త కమిటీలను వేస్తూ అవసరమైన చోట్ల మార్పులు, చేర్పులు చేశారు. కొన్ని నియోజక వర్గాలకు కొత్తగా ఇంఛార్జ్‌లను (సమన్వయ కర్తలు) నియ మించారు.

- అశోక్ కుమార్ నేపథ్యం ఇదే : పల్నాడు జిల్లా పిడుగురాళ్ల మండలం జానపాడుకు చెందిన అశోక్‌కుమార్ వైద్య వృత్తిలో ఉన్నారు. ఆయన పిడుగురాళ్లలో పల్నాడు ఆస్పత్రి అధినేతగా ఉన్నారు. డాక్టర్ అశోక్ కుమార్ 2024 ఎన్నికలకు ముందు వైఎస్సార్‌సీపీలో చేరిన సంగతి తెలిసిందే. నాటి నుంచి పార్టీలో క్రియాశీలకంగా వ్యవహ రిస్తున్నారు. వృత్తి రీత్యా వారి కుటుంబాలు పల్నాడు జిల్లాకు వెళ్లి అక్కడే స్థిరపడ్డారు. వారి కు టుంబాలకు చెందిన వారు ఇప్పటికీ మామిళ్లపల్లిలో ఉంటున్నారని తెలుస్తోంది.

హెల్మెట్ ప్రాణాధారం:ఎమ్మెల్యే

విశాలాంధ్ర - గిద్దలూరు : హెల్మెట్ ప్రాణాధారమని అలాంటి హెల్మెట్ ధరించి జిల్లాకే గిద్దలూరు మోడల్‌గా కావాలని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఆకాంక్షించారు. శనివారం విట్ట సుబ్బ రక్తం కళ్యాణ మండపంలో అమ్మ ఫౌండేషన్ ఆధ్య ర్యంలో పోలీసులకు హెల్మెట్ టోపీ వాటర్ బాటిలను ఎమ్మెల్యే అశోక్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ జిల్లాలో ఎక్కడ లేని విధంగా పోలీసులకు హెల్మెట్లు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. అమ్మ ఫౌండేషన్ చేస్తున్న పలు సామాజిక కార్యక్రమాలు గౌరవించదగ్గ విషయమన్నారు. అమ్మ ఫౌండేషన్ అధ్యక్షుడు బోనేని వెంకటేశ్వర్లు ఏఎంసీ చైర్మన్ బైలడుగు బాలయ్య గిద్దలూరు సొసైటీ అధ్యక్షుడు బాలేశ్వరయ్య కంభం సీఐ మల్లికార్జున శ్రీనివాస్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన నాయకులు పోలీసులు అమ్మ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర - తర్లుపాడు : అప్పుల బాధ తాళలేక విషం తాగి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని పోతలపాడు గ్రామంలో శనివారం తెల్లవా రుజామున 3 గంటల ప్రాంతంలో జరిగినట్లు తర్లుపాడు ఎస్ఐ బ్రహ్మనాయుడు తెలిపారు. మృతుని పేరు రాచకొండ కాశయ్య(42) అని, మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారని తెలిపారు.

కళా ఉత్సవ్ పోటీల్లో పూజ గ్రూపు ప్రతిభ

విశాలాంధ్ర-సిఎస్ పురం : మైనంపాడు డైట్ కళాశాలలో గురు, శుక్ర వారాలలో ఉమ్మడి ప్రకాశం జిల్లాస్థాయి కళా ఉత్సవ్ పోటీల్లో మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థినీలు కె పూజ గ్రూపు నృత్యం -బృందం - ప్రాంతీయ జానపద/ గిరిజన నృత్యం విభాగంలో ఉమ్మడి జిల్లాస్థాయి పోటీలలో విశేష ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచారు జిల్లా స్థాయి అవార్డులు సాధించి రాష్ట్రస్థాయి కళా ఉత్సవ్ పోటీలకు ఎంపికయ్యారని కేజీబీవీ ప్రిన్సిపాల్ షేక్ రేష్మ తెలిపారు. ఈ సందర్భంగా న్యాయనిర్ణేతలు ఎం మురళీకృష్ణ, బ్రహ్మ య్య, సి హెచ్ వి సుబ్బారావు, భిక్షలురెడ్డి, రంగారావు విజేతలుగా ప్రకటించి ప్రిన్సిపాల్ ఎస్ సుబ్బారావు చేతుల మీదుగా విజేత కే పూజ గ్రూపుకు అవార్డులను అందజేసి అభినందనలు తెలిపారు సందర్భంగా కేజీబీవీ విద్యాలయం ప్రిన్సిపాల్ షేక్ రేష్మ మాట్లాడుతూ విద్యార్థినీలు కె పూజ గ్రూపు కృషి, పట్టుదలతో జిల్లా స్థాయి పోటీలలో ప్రతిభా కనబరిచి విజేతగా అవార్డు అందుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. విద్యార్థినీలు కళా ఉత్సవ్ పోటీలలో పాల్గొని కె పూజ గ్రూపు ప్రతిభ కనబరిచి అవార్డులు సాధించడంతో కేజీబీవీ ప్రిన్సిపాల్ షేక్ రేష్మ, కేజీబీవీ విద్యాలయ సిబ్బంది, విద్యార్థినీలు సంతోషం వ్యక్తం చేస్తూ విద్యార్థినిలకు అభినందనలు తెలిపారు.

జ్వరాలకు భయం అవసరం లేదు

వైద్యాధికారి సీహెచ్ ప్రవీణ్ కుమార్

విశాలాంధ్ర-ముండ్లమూరు : నొప్పులతో కూడిన జ్వరాలకు ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని వైద్యాధికారి సీహెచ్ ప్రవీణ్ కుమార్ అన్నారు. మండలంలోని మారెళ్ళ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లో గల పూరి మెట్ల గ్రామంలో శనివారం వైద్య శిబిరం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్వరాలు చికెన్ గున్యా వైరస్‌గా గుర్తించామన్నారు. జ్వరాలు దోమ కాటు వల్ల వస్తుందని, ప్రతి ఒక్కరూ రాత్రి సమయాల్లో దోమ తెరలు వాడాలని సూచించారు. గ్రామంలోని డ్రైనేజీల్లో హైపిటి స్ప్రే చేయిస్తున్న మన్నారు. ఈ శిబిరంలో 70 మంది రోగులను పరీక్షించగా జ్వరాలు లేవని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ కోలాహలం అప్పలరాజు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కిరణ్, ఏఎన్ఎంలు రత్నకుమారి, రమణ కుమారి, ఆషాలు తదితరులు పాల్గొన్నారు.

కళాఉత్సవ్ పోటీల్లో

మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-ముండ్లమూరు : కళా ఉత్సవ పోటీలలో ముండ్లమూరు మోడల్ స్కూల్ విద్యార్థులు అత్యంత ప్రథమ కనపరిచి ప్రథమ స్థానం సాధించినట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ కే పూర్ణచంద్రరావు తెలిపారు. ఈ పోటీలను ప్రకాశం జిల్లాలోని మైనంపాడు డైట్ కళాశాలలో సర్వ శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లాలోని ఒంగోలు, కనిగిరి ,మార్కాపురం, డివిజన్‌లోని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో ముళ్ళమూరు ఆదర్శ పాఠశాల చెందిన ఎన్ అశ్విని, పీ భూమిక, లు ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ విజయం సాధించ డంలో తోడ్పడిన ఉపాధ్యాయులు శివ మల్లేశ్వరి, గ్రేసియానా, ఎనుముల అంజిరెడ్డి లను ప్రత్యేకంగా అభినందించారు. అనంత రం ప్రిన్సిపాల్‌కు సర్టిఫికెట్లను బహుమతి ప్రధానం చేశారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

కనిగిరి మండల టీడీపీ నూతన అధ్యక్షుడిగా

కృష్ణారెడ్డి నియామకం

విశాలాంధ్ర - కనిగిరి : కనిగిరి మండల టీడీపీ నూతన అధ్యక్షుడిగా నియమితులైన కొండా కృష్ణారెడ్డిని బొమ్మిరెడ్డిపల్లి టీడీపీ నాయకులు శనివారం కనిగిరిలోని అమరావతి గ్రౌండ్ నందు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. మండల స్థాయి నాయకత్వానికి కొత్త ఉత్సాహాన్ని తీసుకొచ్చేలా కృషి చేస్తారని నాయకులు ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు. ఉపాధ్యక్షులు మాచిపల్లి జనార్దన్ రాజు, బొల్లా నాగేశ్వరరావు (డీలర్), హరిబాబు తదితరులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఓబుల్ రెడ్డి (బజాజ్ షోరూం) శ్రీహరి (డీలర్), వెంకటేశ్వర్లు, శీలం బ్రహ్మారెడ్డి, ఈర్ల గురవయ్య, బాలకోటయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

జనగణనలో కులగణను చేపట్టాలి

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : రాష్ట్రంలో జనగణనలో కులగణను చేపట్టాలని, బీసీ కులాల జనాభా ప్రాతిపదికన తెలంగాణ మాదిరిగా స్థానిక సంస్థలలో సీట్లు కేటాయించాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య, కౌన్సిల్ సభ్యులు కేవీ కృష్ణ గౌడ్ తెలిపారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో 14వ తేదీన ఉదయం 10 గంటలకు విజయవాడలో గాంధీనగర్, హోటల్ ఐలాపురం ప్రక్కన,శ్రీ రామ ఫంక్షన్ హాల్ నందు జరిగే రాష్ట్రస్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య, కౌన్సిల్ సభ్యులు కెవి కృష్ణ గౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మన రాష్ట్రంలో దాదాపు 143 వెనుకబడిన కులాలు ఉన్నాయి. గత స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు కేటాయించిన స్థానాలు తగ్గించడం వలన వేల సంఖ్యలో స్థానిక సంస్థలకు చెందిన పదవులు బీసీలు కోల్పోయారు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం జనాభా లెక్కల సందర్భంగా కులగణన చేపట్టడం వల్ల ఏ ఏ కులాలు ఎంతమంది ఉన్నది లెక్క తేల్చింది. అందుకను గుణంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు స్థానిక సంస్థలు ఎన్నికల్లో సీట్లు కేటాయిస్తూ అసెంబ్లీలో రెండు బిల్లులు ఏకగ్రీవంగా ఆమోదించారు. తదుపరి గవర్నర్ ను కలిసి ఆమోదించాల్సిందిగా కోరారు. ఇటీవలే ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం కూడా దేశవ్యాప్తంగా జనగణనలో కులగణను చేపడతామని ప్రకటించిందన్నారు. తమది డబల్ ఇంజన్ సర్కార్ అని చెప్పుకునే రాష్ట్ర ప్రభుత్వం తమ పార్టీ బీసీ ప్రభుత్వమని జపం చేస్తూనే మరోవైపు కులగణన ను చేపట్టడానికి ముందుకు రావడం లేదు. రాజకీయాలకు అతీతంగా బీసీ కులాల నాయకులు, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొనే ఈ సమావేశానికి చేతివృత్తిదారులు పాల్గొనాలని కోరారు.

భారత విముక్తి తత్వవేత్తగా అంబేద్కర్‌కు గుర్తింపు

విశాలాంధ్ర - కనిగిరి : భారతదేశ విముక్తి తత్వవేత్తగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ను గుర్తించాలని అంబేద్కర్ ధర్మ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మాస్టర్ ఇంగిలాల రామచంద్రరావు అన్నారు. శనివారం కనిగిరిలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో అంబేద్కర్ ధర్మ పోరాట సమితి రాష్ట్ర నాయకులు చదలవాడ బాల గురవయ్య అధ్యక్షతన అంబేద్కర్ సిద్ధాంత అధ్యయన తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంబేద్కర్‌ను కేవలం రిజర్వేషన్ల స్థాపకుడిగానే చూడకూడదని, ఆయన భారతదేశానికి విముక్తి తత్వశాస్త్రాన్ని అందించిన మహనీయుడని పేర్కొన్నారు. ఆధునిక భారతదేశ బుద్ధుడిగా ఆయన చేసిన సేవలను, బౌద్ధ ధర్మాన్ని స్వీకరించి ప్రపంచానికి విముక్తి సందేశాన్ని అందించిన విధానాన్ని వివరించారు. దీనిని ప్రజలకు చేరువ చేయడానికి రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో "సామాజిక ప్రజాస్వామ్య తత్వవేత్త" అనే పుస్తకాన్ని ఆవిష్కరించి, ఆయనకు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పందిటి మోహన్, పూలే సేవా సమితి సభ్యులు, సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై రవీంద్రబాబు, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సయ్యద్ యాసిన్, న్యాయవాదులు, ఉపాధ్యా యులు, సామాజిక ఉద్యమకారులు, బుద్ధిస్టులు పాల్గొన్నారు.

కమిషనర్‌ను కలసిన ఒంగోలు మానవత కమిటీ

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ కమిటీ ప్రతినిధి బృందం సంస్థ చైర్మన్ మారెళ్ళ సుబ్బారావు ఆధ్వర్యంలో ఒంగోలు నగరపాలక సంస్థ కమిషనర్ కె. వెంకటేశ్వరరావుని కలిసి మానవత సంస్థ సేవా కార్యక్రమాలు కమిషనర్‌కి వివరించడం జరిగింది. ఫ్రీజర్ బాక్సులు, శాంతి రథం ఉంచుకొనుటకు ఒంగోలు ఆర్టీసీ బస్టాండ్ పక్కన గల మహాప్రస్థానం నందు అవకాశం ఇప్పించవలసినదిగా కోరారు. కమిషనర్ అనుమతిని మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సేవ సంస్థ చైర్మన్ మారెళ్ళ సుబ్బారావు, జిల్లా కమిటీ బాధ్యులు తమటం రామిరెడ్డి, అధ్యక్షులు శరభలింగాచారి, కోశాధికారి ఎం.భోజిరెడ్డి, జాయింట్ సెక్రెటరీ మోటుపల్లి వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు వడ్డెంపూడి సుజాతరావ్, కోసూరిశ్రీదేవి, చెరుకూరిఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆదిలక్ష్మికి టీడీపీ నాయకులు నివాళులు

విశాలాంధ్ర- కనిగిరి : మండల పరిధిలోని మోరవారిపల్లి గ్రామంలో కనిగిరి ఏఎంసి డైరెక్టర్ గాయం కృష్ణారెడ్డి తల్లి అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలిసిన వెంటనే కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని ఆదిలక్ష్మి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ గాయం తిరుపతిరెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య,ఎంపీటీసీ ఉడుముల వెంకట సుబ్బారెడ్డి, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి మువ్వా రంగసాయి యాదవ్,గంటా శ్రీనివాసులు రెడ్డి,రైల్వే కాంట్రాక్టర్, (బెంగుళూరు),సర్పంచ్ సాని కొమ్ము బ్రహ్మారెడ్డి,సింగిల్ విండో అధ్యక్షులు కుందురు నారాయణరెడ్డి,గాయం రామిరెడ్డి, చీకటి వెంకట సుబ్బయ్య, తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొని ఆదిలక్ష్మి పార్థివ దేహానికి నివాళులర్పించడం జరిగింది.

సాయిబాబా గుడిలో నూకసానీ బాలాజీ పూజలు

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : ఏపీ టూరిజం శాఖ చైర్మన్ నూకసాని బాలాజీ శ్రీశైలం వెళ్లి తిరిగి వస్తూ దోర్నాల్లోని సాయిబాబా గుడి వద్ద శనివారం సాయిబాబా గుడిని సందర్శించారు. కుటుంబ సమేతంగా శ్రీశైలం వెళ్లి మల్లికార్జున స్వామి దర్శించి తిరుగు ప్రయాణంలో దోర్నాల సాయిబాబా గుడి వద్ద ఆలయ కమిటీ వారు, ఏపీ టూరిజం చైర్మన్ బాలాజీని సాయిబాబా గుడి వద్దకు తీసుకువెళ్లి పూజలు నిర్వహించి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మండల నాయకులు కలిసి సన్మానించారు. బట్టు సుధాకర్ రెడ్డి, కొప్పుల వెంకట సుబ్బారెడ్డి, బందారు సుబ్బనారాయణ, శ్రీనివాస యాదవ్, కేతు మురళి, ఒంటేరు రమణ ,ఆలయ కమిటీ పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించండి సారూ

విశాలాంధ్ర -తాళ్లూరు: మండల నియోజక వర్గ కేంద్రాలకు పలు పనులపై వెళ్లాలంటే బస్సు సౌకర్యం సక్రమంగా లేక మండల చిరవి గ్రామాలైన బొద్దికూరపాడు ,చింతల పాలెం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తూర్పుగంగవరం వైపు , నియోజక వర్గ కేంద్రం దర్శి వైపు వెళ్లాలంటే ఉదయం 9గంటల తర్వాత సాయంత్రం 2.30 గంటల వకు బస్సు లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పొదిలిలో ఉదయం 6.45 బస్సులు దేరు బస్సు బొద్దికూరపాడు , తూర్పుగంగవరం మీదుగా ఒంగోలు వెళ్తున్నదని అదే బస్సు తిరిగి రిటర్ ట్రిప్ అదే రూట్ వచ్చి పొదిలి వెళ్లక పోవటంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని అంటున్నారు. అదే బస్సు ఒంగోలు నుండి చీమకుర్తి మీదుగా కనిగిరి వెళ్తున్నదని తెలిపారు. ఆ విధంగా కాకుండా ఒంగోలు నుండి దర్శి కి వయా తూర్పుగంగవరం, బొద్దికూరపాడుకు నడిపినట్లయితే అనేక గ్రామాల ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.

ఏపీఎస్ ఆర్టీసీ అధికారులు , పొదిలి డిపో మేనేజర్ స్పందించి తగిన విధంగా చర్యలు తీసుకుని ప్రజలకు, మహిళలకు స్త్రీశక్తి పథకం సక్రమంగా వినియోగించుకునేలా ఆర్టీసీ సర్వీసులు పెంచాలని ఆయా గ్రామాల ప్రజలు మహిళలు కోరుతున్నారు.

ప్రజల సంక్షేమానికి సీఎం చంద్రబాబు కృషి

❑ ఆటో డ్రైవర్లకు దసరాకు రూ. 15 వేల ఆర్థిక సాయం అందిస్తాం

❑ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

లవిశాలాంధ్ర-టంగుటూరు : రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం నారా చంద్రబాబు నాయుడు పాటుపడుతున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. శనివారం నాడుప్రకాశం జిల్లా టంగుటూరు మండలం తూర్పు నాయుడుపాలెం క్యాంపు కార్యాలయంలో 13 మంది లబ్ధిదారులకు రూ.22 లక్షల విలువైన సీఎం. ఆర్.ఎఫ్ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం చంద్రబాబు పాటుపడుతున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తున్నాం. తల్లికి వందనం, స్త్రీ శక్తి, దీపం, అన్నదాత సుఖీభవ, మెగా డీఎస్సీ ఇలా హామీలన్నీ ఏడాదిలోనే అమలు చేశాం. ఆటో డ్రైవర్లకి దసరా నాడు రూ. 15 వేల ఆర్థిక సాయం అందిస్తాం. సంక్షేమం పేరుతో జగన్ దోపిడీకి పాల్పడ్డారు. చంద్రబాబు నాయుడు ఏం చేసినా ప్రజల శ్రేయస్సుకే, జగన్ ఏం చేసినా అందులో మోసం, దోపిడీ ఉంటుందని మంత్రి అన్నారు.

పట్టణాలకు దీటుగా పల్లెలు

ఎమ్మెల్యే ముత్తుముల

విశాలాంధ్ర - గిద్దలూరు : పల్లెలకు దీటుగా గ్రామ అభివృద్ధి కోసం కుటుంబ ప్రభుత్వం ప్రయోగాత్మకంగా పథకాల అమలు చేస్తుందని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. శనివారం గౌతవరం గ్రామంలో మ్యాజిక్ డ్రైన్స్ ఆయన ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రయోగాత్మకంగా మొదలు పెట్టిన మ్యాజిక్ డ్రైన్స్ ప్రకాశం జిల్లాలో మొదటగా ఆరు గ్రామ పంచాయతీలకు మంజూరు కాగా గిద్దలూరు నియోజకవర్గంలో రాచర్ల మండలం గౌతవరం గ్రామంలో ప్రియతమకంగా ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే గౌతవరం గ్రామంలో 2.8 కిలోమీటర్లు మ్యాజిక్ డ్రైన్స్ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ కావడంతో ఓర్వలేని వైసిపి నాయకులు అడ్డగోలు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. పొగాకు కొనుగోలు చేయట్లేదని విమర్శను కూడా కొనుగోలు చేసి చూపించామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాచర్ల మండల పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర గ్రీనింగ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ కటికే యోగానంద్, జిల్లా ఏపీడి ఎస్ భాస్కర్ రావు, సొసైటీ బ్యాంక్ చైర్మన్ గోపిరెడ్డి జీవన్ రెడ్డి, గిద్దలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, మాజీ సర్పంచ్ రామకోటయ్య, మండల వాణిజ్య విభాగం అధ్యక్షులు పాపిశెట్టి శ్రీనివాసులు, ఎంపీడీవో సూర్య వెంకటరామిరెడ్డి టిడిపి నాయకులు వెంకటపతి జనసేన అధ్యక్షుడు బాలకృష్ణ, ఉపాధి హామీ మహాలక్ష్మి దేవి టీడీపీ నాయకులు, అధికార యంత్రాంగం పాల్గొన్నారు.

కాటికాపరి వృత్తిగా గుర్తించాలి

విశాలాంధ్ర - గిద్దలూరు : కాటికాపరి వృత్తిగా గుర్తించాలని పలువురు నాయకులు పేర్కొన్నారు. శనివారం గిద్దలూరులోని యూటీఎఫ్ కార్యాలయంలో జరిగిన సదస్సులో వారు మాట్లాడుతూ కాటికాపర్లను కర్ణాటకలో నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించి వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు ఇస్తామని హామీ ఇచ్చింది అన్నారు. రాష్ట్రంలో కూడా రాబోయే అసెంబ్లీ సమావేశంలో తమపై ఒక నిర్ణయం తీసుకోవాలని అందుకోసం సచివాలయంలో అర్జీలు ఇవ్వడం ప్రారంభించి వివిధ దశల్లో పోరాటం చేస్తామన్నారు. ఎస్ జి కే ఎస్ నాయకుడు రాజేశ్వరరావు కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రఘురాం పరదేశి రాజశేఖర్ సిఐటి నాయకుడు ఆవులయ్య తదితరులు మాట్లాడారు. సమావేశంలో వివిధ మండలాల నుండి హాజరైన ప్రతినిధులు పెద్దన్న, సురేష్, విజయ భాస్కర్, సుధాకర్, డేవిడ్ రాజ్, సామెల్, ప్రదీప్, ఆనంద్ కుమార్, కేశాలు, ఎలీషా రాజు, సతీష్ కుమార్, ఏసేపు, విక్టర్, మనోహర్ పాల్గొన్నారు.

కుటుంబ సాధికార సభ్యులే పార్టీకి మూలస్తంభాలు

ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

విశాలాంధ్ర- వెలిగండ్ల : అన్న ఎన్టీఆర్ టీడీపీని స్థాపించినప్పటి నుంచి గ్రామాల్లో ఉంటున్న కె ఎస్ ఎస్ సభ్యులు క్షేత్రస్థాయి నుండి పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ పార్టీకి ఎల్లప్పుడూ మూల స్తంభాలుగా అండగా ఉన్నారని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు నరసింహారెడ్డి అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయం ఆవరణంలో మండల పార్టీ అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన కె ఎస్ ఎస్ సభ్యుల ఆత్మీయ సమావేశంలో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్క ఉగ్ర నరసింహారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను సమర్థవంతంగా అమలుపరిచి రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి మేలు కలిగేలా చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రజలకు మేలు కలగడాన్ని జీర్ణించుకోలేకపోతున్న వైసీపీ శ్రేణులు పార్టీపై దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. వైసిపి చేస్తున్న అసత్య ఆరోపణలను కే ఎస్ ఎస్ సభ్యులు సమర్థవంతంగా క్షేత్రస్థాయిలో తిప్పి కొట్టాలని అన్నారు. ఈ క్రమంలో నిర్మాణం పూర్తి అయ్యి ప్రారంభానికి ఉన్న గన్నవరం బ్రిడ్జిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి, రాష్ట్ర పార్టీ కార్యదర్శి దొడ్డ వెంకట సుబ్బారెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గోన ప్రతాప్, జిల్లా అధికార ప్రతినిధి గవదకట్ల హరికృష్ణ, మండల పార్టీ మాజీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, కొండు విజయభాస్కర్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్లు సాల్మన్ రాజ్, బొప్పరాజు లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు ముక్కు పెద్దిరెడ్డి, ఎంపీటీసీ చిలకల వెంకటేశ్వర్ రెడ్డి, కనిగిరి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కసునూరి మౌలాలి, ఏరువ చెంచి రెడ్డి, వెన్న రమణారెడ్డి, గంజి రాజశేఖర్ రెడ్డి, ముక్కు వెంకటేశ్వర్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

లక్కవరంలో వైద్యశిబిరం నిర్వహణ

విశాలాంధ్ర -తాళ్లూరు: తూర్పుగంగవరం పీహెచ్‌సీ పరధిలోని లక్కవరం గ్రామంలో వైద్య శిబిరాన్ని వైద్యుడు డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. వైద్యపరీక్షలు నిర్వహించి దీర్ఘకాలిక , జ్వరాలకు అవసరమైన మందులు అందించారు. హెచ్ఈఓ చంద్రశేఖర్ బాబు , ఎం ఎల్ హెచ్ పి వంశీ నాయక్ , ఆశ కార్యకర్తలు పాల్గొ న్నారు.

రైతులకు యూరియా అందజేత

విశాలాంధ్ర -తాళ్లూరు: మన్నేపల్లి సొసైటీ పరధిలో రైతులకు అవసరమైన యూరియా అందుబాటులో ఉన్నట్లు సొసైటీ చైర్మన్ గొంది రమణా రెడ్డి (సమర) తెలిపారు. రైతులు తమ పొలం పాస్ పుస్తకం , ఆధార్ జిరాక్స్ తీసుకుని వస్తే వివరాలు నమోదు చేసుకుని యూరియా అందిస్తామని తెలిపారు.

ముస్లింల పక్షపాతి ఎమ్మెల్యే దామచర్ల

విశాలాంధ్ర- ఒంగోలు : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రోత్సాహంతో ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు ముస్లింల సంక్షేమ పట్ల ప్రత్యేక చర్యలు చేపడుతున్నారని, ఒంగోలు నగర పరిధిలోని కేశవరాజు కుంటలో ముస్లిం ఖబరస్థాన్ (స్మశాన వాటిక) మూడు ఎకరాల స్థలాన్ని కేటాయించి తన దొడ్డ మనసును చాటుకున్నారని తెలుగుదేశం పార్టీ మైనారిటీ నాయకులు పేర్కొన్నారు. ఒంగోలు నగర టిడిపి మైనారిటీ సెల్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముస్లిం ఖబరస్తాన్ (స్మశాన వాటిక) కొరకు మూడు ఎకరాల స్థలాన్ని కేటాయించడం పట్ల ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావును తెదేపా ముస్లిం నాయకులు ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు నేతృత్వంలో ముస్లింలకు 2014-19 కాలం ఒక స్వర్ణ యుగంగా వారు ముస్లిం నాయకులు అభివర్ణించారు. 2024లో మరోమారు ఎమ్మెల్యేగా గెలుపొందిన దామచర్ల జనార్దన్ రావు ముస్లింలను అన్ని రంగాలలో అభివృద్ధి చెందేలా ప్రత్యేక కార్యాచరణతో ముందుకు పోతున్నారని పేర్కొన్నారు. దశాబ్దాలుగా ఒంగోలు నగర ముస్లిం ప్రజలకు కలగా మిగిలిన రెండవ స్మశాన వాటిక సమస్యను చిత్తశుద్ధితో ముస్లిం నివాస ప్రాంతాలకు అతి దగ్గరగా వివాదరహితమైన భూమిని మూడు ఎకరాలు కేటాయించి ముస్లింల పట్ల వారికి గల ఆపేక్షను ఎమ్మెల్యే జనార్ధన్‌రావు మరోమారు రుజువు చేసుకున్నారని ముస్లిం నాయకులు పేర్కొన్నారు. ముస్లిం సమాజం అంతా తెలుగుదేశం పార్టీకి, దామచర్ల జనార్దన్‌రావు కి ఎల్లవేళలా అండగా నిలవాలని టిడిపి ముస్లిం నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా ముస్లిం నాయకులు షేక్ కఫిల్ భాష, పఠాన్ హనీఫ్ ఖాన్, షేక్ అజీమున్నీసా, షేక్ శిలార్, షేక్ మున్నా, సయ్యద్ కరిముల్లా, షేక్ అల్లాబక్షు (బక్షి), పఠాన్ మహమ్మద్ ఖాన్ (దుంప), పఠాన్ నాయబ్, షేక్ ఆరిఫా, షేక్ ఖాసిం, షేక్. సుల్తాన్, షేక్ మహబూబ్ బాషా, షేక్ షబ్బీర్, షేక్.యాకుబ్ ఆలి, పఠాన్ అహమ్మద్ బాషా, అబ్దుల్లా, షేక్.సాదిక్, యూసుఫ్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శిద్దా లక్ష్మీ పద్మావతి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-చీమకుర్తి : రాష్ట్ర మాజీమంత్రి శిద్దా రాఘవరావు సతీమణి శిద్దా లక్ష్మీ పద్మావతి జన్మదిన వేడుకలు చిమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో ఘనంగా జరిగాయి. గోల్డెన్ గ్రానైట్ మేనేజర్ ఏ.గిరి బాబు, కాట్రగడ్డ రమణయ్య, ఆధ్వర్యంలో శ్రీమతి లక్ష్మీ పద్మావతి జన్మదిన వేడుకలలో శిద్దా రాఘవరావు అభిమానులు, శ్రేయోభిలాషులు, జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు,ఆర్యవైశ్య మహిళా విభాగ్, ఆర్యవైశ్య యువజన సంఘం,వాసవి సేవాదళ్ నాయకులు, పాల్గొన్నారు. అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేకును శిద్దా రాఘవరావు దంపతులు కట్ చేశారు.అనంతరం భారీ గజ మాలతో సత్కరించారు.ఆలయ ఇంచార్జ్ ఎమ్.వెంకటేశ్వర్లు, అర్చకులు శిద్దా రాఘవ రావు,లక్ష్మి పద్మావతి దంపతులను గజమాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

జ్యోతి గ్రానైట్ ఆధ్వర్యంలో వేడుకలు :-
మాజీ మంత్రి శిద్దా రాఘవ రావు సతీమణి శిద్దా లక్ష్మి పద్మావతి పుట్టినరోజు వేడుకలు శ్రీ హరిహర క్షేత్రంలో వైభవం గా నిర్వహించారు. జ్యోతి గ్రానైట్ సి ఓ.ఓ ఎమ్.శివ రామ్ ఆధ్వర్యంలో జ్యోతి గ్రానైట్ సిబ్బంది ఏర్పాటు చేసిన భారీ కేకును శిద్దా దంపతులు కట్ చేసారు. అనంతరం జ్యోతి గ్రానైట్ భారీ గజమాలతో శిద్దా దంపతులను సత్క రించారు. శిద్దా లక్ష్మి పద్మావతి జన్మదినం పురస్క రించుకుని ఆలయ అర్చకులు,శ్రీశైలం దేవస్థానం వేద పండితులు,శ్రీ హరిహర క్షేత్రం అర్చకులు సుబ్రమణ్యం శర్మ,హరి కుమారా చార్యులు, హరికృష్ణ శర్మ,కృష్ణ శర్మ శిద్దా రాఘవరావు దంపతులకు వేద ఆశీర్వాదాలు అందచేసారు. ఈ వేడుకలలో శిద్దా రాఘవరావు కుటుంబ సభ్యులు, రావిపూడి లక్ష్మి నారాయణ దంపతులు,గుమ్మడి సాయి బాబా ఆర్యవైశ్య సంఘం నాయకులు, ఆర్యవైశ్య జిల్లా నాయకులు, పెద్ద సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

వెంటాడుతున్న పంచాయతీ కార్యదర్శుల కొరత

● 9 పంచాయతీలకు ఇన్చార్జ్‌లే దిక్కు

● పడకేసిన పారిశుధ్యం

● పొంచి ఉన్న అంటూ వ్యాధుల ముప్పు

విశాలాంధ్ర-బల్లికురవ : ప్రతి గ్రామ సచివాలయానికి ఒక పంచాయతీ కార్యదర్శి ఉండాల్సి ఉన్న బల్లికురవ మండలంలో మాత్రం పంచాయతీ కార్యదర్శుల కొరత ప్రజలకు తీవ్ర ఇబ్బంది పెడుతుంది. సాధారణ బదిలీలో ఖాళీగా ఉన్న గ్రామాలకు కార్యదర్శులు వస్తారని అనుకుంటే ఎవరు రాలేదని దీంతో ఉన్న కార్యదర్శులను రెండు మూడు చొప్పున ఇన్చార్జులుగా నియమించారు.దీంతో కార్యదర్శులు విధులు సక్రమంగా నిర్వహించలేక పోతున్నారు. గ్రామాలలో పారిశుద్ధ్యం పడకేసింది.రోడ్ల వెంబడి వ్యర్థాలు రోజురోజుకి పెరిగిపోతున్నాయి.ఇప్పుడు కురుస్తున్న వర్షాలకు అంటూ వ్యాధులు ముప్పు పొంచి ఉంది అని ప్రజలు వాపోతున్నారు.బల్లికురవ మండలంలో 21 గ్రామ పంచాయతీలు ఉండగా 12 మంది కార్యదర్శులు మాత్రమే విధులలో ఉన్నారు బల్లికురవ మండలం లో పంచాయతీలకు కార్యదర్శి పోస్టులు ఖాళీగా ఉన్నాయి.12 గ్రామాలలో ఉన్న కార్యదర్శులకు ఇన్చార్జిలుగా నియమించారు.దీంతో ఇన్చార్జి కార్యదర్శులు సకాలంలో గ్రామాలలో అభివృద్ధి పనులు చేపట్టలేకపోతున్నారు.గ్రామాలలో ఎక్కడ చూసినా పారిశుద్ధ్యం పడక వేసి ఉంది.రోడ్లు వెంబడి వ్యర్థాలు పెద్దలు ఎత్తున ఉన్నాయి.రోడ్లు వెంట వెళ్తుంటే దుర్వాసన వస్తుంది.

● **సమస్యలు ఫుల్..నిధులు నిల్...:**

బల్లికురవ మండలంలోని బల్లికురవ పంచాయతీలో పారిశుద్ధ్య పనులు చేయటం లేదని ప్రజలు అంటున్నారు. నాలుగు రోడ్ల కూడలిలో అయితే వ్యర్థాలను ప్రజలు రోడ్డు మీద పడి వేసి పోతు న్నారని అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.పగలు రాత్రి అని తేడా లేకుండా ప్రజల మధ్య వీధి కుక్కలు తిరు గుతూ భయాందోళన చేస్తున్నాయని సంబంధిత అధికారులు వెంటనే వీధి కుక్కలను అడవుల్లో వదిలే యాలని ప్రజలు కోరుకుంటున్నారు.రాత్రిపూట విద్యుత్ స్తంభాలకు లైట్లు లేక ఇబ్బంది పడుతున్నామని వాపోతున్నారు. ముక్తేశ్వరం పంచాయతీలో పారిశుద్ధ్యం పడకేసిందని సైడ్ డ్రైనేజీలో మురుగు పేరకపోయి దోమలు వ్యాపించి ఇబ్బంది పడుతున్నామని అధికారులు వచ్చినప్పుడు బ్లీచింగ్ చల్లించి మామా అనిపించుకుంటున్నారని ప్రజల సమస్యలను అడిగితే పంచాయితీలో నిధులు రావడంలేదని చెబుతున్నారనిప్రజలు అంటున్నారు.

వెలవెలబోతున్న వీర్ల చెరువు

- సాగర్ నీరు వచ్చిన చెరువుకు చేరని నీరు

విశాలాంధ్ర-బల్లికురవ : ఎగువ ప్రాంతాల్లో వర్షాలు బాగా పడి అన్ని డ్యాములు పూర్తిస్థాయిలో నిండిన సాగునీటి చెరువులు మాత్రం వెలవెల బోతున్నాయి. సకాలంలో నీరు చెరువులకు నింపకపోవడంతో పంటల సాగు ప్రశ్నార్థకంగా మారింది. పలు గ్రామాల్లో చెరువులన్నీ నీరు లేక ఒట్టిపోయి ఉన్నాయి.దీంతో చెరువులను నింపితే పంటల సాగు సులువు అవుతుందని రైతులు అంటున్నారు.బల్లికురవ నక్కబొక్కలపాడు గ్రామాలకు సాగునీరు అందించే వీర్ల చెరువులో సరిపడా నీరు లేదు.350 ఎకరాల విస్తీర్ణం కలిగిన సాగునీటి చెరువులో అరకొరగా గుంటల్లో నీరు ఉంది.దీంతో చెరువు ఆయకట్టులో ఉన్న పంట భూములు బీడు భూములుగా మారాయి.అధికారులు రైతులు సమన్వయంతో చెరువుకు నీటిని నింపితే పంటల సాగు చేపట్టే అవకాశాలు ఉన్నాయి.

సేవలతోనే మన్ననలు

విశాలాంధ్ర-సంతమాగులూరు : వృత్తినే దైవంగా భావించి, అంకిత భావంతో సేవలు అందిస్తే గుర్తింపుతో పాటు అం దరి మన్ననలు, అవార్డులు సైతం పొందవచ్చని ఆ కోవకి చెందినవారు ఉపాధ్యాయిని కొల్లి మోహనాంజలి అని మాజీ ఎమ్మెల్సీ కేవీ. లక్ష్మణరావు ప్రశంసించారు. మక్కెనవారిపాలెం జెడ్పీఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఖాశిం అధ్యక్షతన రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మోహనాంజలి, శ్రీనివాసరావు దంపతులకు సన్మానసభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు చేతులు మీదుగా మోహనాంజలి దంపతులను శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. టీచర్లు నరేంద్ర కుమార్, నాసర్‌వలి, రంగారెడ్డి పాల్గొన్నారు.

నూతన కలెక్టర్‌ను కలసిన తహశీల్దార్

విశాలాంధ్ర - కారంచేడు : బాపట్ల జిల్లా కొత్త కలెక్టర్‌గా డాక్టర్ వాసుదేవ వినోద్ కుమార్ శనివారం ఉదయం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా వ్యాప్తంగా పలువురు ప్రజా ప్రతి నిధులు, అధికారులు, ఉద్యోగ సంఘాల నాయకులు, వివిధ వర్గాల ప్రతి నిధులు కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలుస్తూ అభినందనలు తెలియ జేశారు. ఈ క్రమంలో కారంచేడు మండల తహశీల్దార్ నాగరాజు కూడా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి డాక్టర్ వినోద్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఆయనకు గ్రీన్ పర్యావరణం ప్రతీకగా ఒక చిన్న మొక్కను అందజేసి అభినందనలు తెలిపారు.

తప్పిన పెను ప్రమాదం!

విశాలాంధ్ర - సంతమాగు లూరు : ఆర్టీసీ బస్సును వెనుక వస్తున్న లారీ ఢీకొన్న సంఘటన శనివారం పుట్టా వారిపాలెం జంక్షన్ వద్ద చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అద్దంకి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు నరసరావుపేట వైపు వెళ్లేందుకు అడ్డరోడ్డు జంక్షన్ వద్దకు చేరుకుంది. అదే సమయంలో హైదరాబాద్ వైపువెళ్తున్న టర్బో లారీ బస్సును వెనుకగా తాకడంతో కిటికీ అద్దాలు పగిలినట్లు సమాచారం. అయితే ప్రయాణికులకు ఎలాంటి గాయాలు కాలేదు.దీంతో పెను ప్రమాదం తప్పిందని అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

అద్దంకి కొండ వద్ద విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు

విశాలాంధ్ర - అద్దంకి : అద్దంకి కొండ వద్ద నూతనంగా విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరైనట్లు విద్యుత్ శాఖ కన్స్ట్రక్షన్ వింగ్ ఏఈ వేణుగోపాల్‌రెడ్డి చెప్పారు. శనివారం ఆయన సబ్ స్టేషన్ నిర్మాణం చేపట్టనున్న స్థలాన్ని పరిశీలించారు. అద్దంకి కొండ వద్ద నిర్మాణంలో ఉన్న టిడ్కో గృహాలకు విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరైనట్లు చెప్పారు.డిసెంబర్ నెలాఖరుకు పనులు పూర్తి చేస్తామన్నారు.

టీకాలు వేయించాలి

విశాలాంధ్ర-చీరాల రూరల్ : చీరాల, వేటపాలెం, చిన్నగంజాం మండలాల లోని పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు ఉచితంగా వేయనున్నట్లు చీరాల వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ చిట్టిబాబు తెలిపారు. సెప్టెంబర్ నెల 15వ తేదీ నుండి అక్టోబర్ 15వ తేదీ వరకు టీకాలు వేయనున్నట్లు తెలిపారు.నాలుగు నెలల దూడల నుండి అన్ని పశువులకు గాలి కుంటు వ్యాధి రాకుండా నివారణ టీకాలు వేయించా లన్నారు.పశు పోషకులు ఈ అవకాశాన్ని వినియోగించు కోవలసినదిగా కోరారు.

క్షయ వ్యాధిపై అవగాహన

విశాలాంధ్ర-చీరాల రూరల్ : మండలంలోని ఈపురుపాలెం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రొటెక్ట్ సంస్థ, ఫినిష్ సంస్థల ఆధ్వర్యంలో ఐటీసీ లిమిటెడ్ అగ్రి బిజినెస్ డివిజన్ చీరాల సౌజన్యంతో రెండు రోజులు నిర్వహి ంచిన ఉచిత వైద్య శిబిరం ముగిసింది.ఈ సందర్భంగా బివిఎటిబి వైద్యులు షేక్ మహమ్మద్ సాదిక్ మాట్లాడుతూ క్షయ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎవరికైనా దగ్గు రెండు వారాలకు మించి ఉన్నట్లయితే వెంటనే సంబంధిత వైద్యుడిని సంప్రదించాలన్నారు.క్షయ వ్యాధిని వైద్య చికిత్సతో మందుల ద్వారా నివారించవచ్చు నన్నారు.ఉచిత వైద్య శిబిరానికి హాజరైన వారికి వైద్య పరీక్షలు నిర్వహించి,వైద్య సలహాలు సూచించి,మందులను ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వైద్యులు శ్రీదేవి,యాకబ్,జ్యోతిర్మయి,జిల్లా, పిహెచ్సిల సిబ్బంది, ఐటిసి మేనేజర్లు ఎన్.రామకృష్ణారావు, ఎంఎన్ఎన్ రెడ్డి, ప్రొటెక్ట్ సంస్థ కార్యదర్శి శవనం చంద్రారెడ్డి, ఫినిష్ సంస్థ ప్రాజెక్టు మేనేజర్ నవీన్, నారాయణ, మోహన్ రెడ్డి, భూషణ్ తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-రేపల్లె : తిరుమల తిరుపతి దేవస్థానములు ఆర్థిక నిధులతో సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పోటు మెరక గ్రామంలో నిర్మా ణం జరిగిన వెంకటేశ్వర స్వామి దేవాలయంలో రెండవ శనివారం పురస్కరించుకొని వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అన్న ప్రసాద కార్యక్రమం సత్సంగం కార్యక్రమం జరిగింది.ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బాపట్ల జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకర రావు మాట్లాడుతూ కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామిని పూజించి సేవించటం వల్ల సకల శుభాలు కలిగి స్వామి వారి కరుణాకటాక్షాలు కలుగుతాయని తెలియజేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ పేరం కోటేశ్వర రావు, రేపల్లె చెంచయ్య, బొల్లిముంత సుందరరామిరెడ్డి, శ్రీకృష్ణయ్య, కాగితాల సూర్య, గరికపాటి రాంబాబు, అర్చకులు కట్ట మహేష్ పాల్గొన్నారు.

సింగరకొండలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర -అద్దంకి : సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో భక్తులు స్వామి వారికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భాద్రపద మాసం శనివారం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున ప్రసన్నాంజనేయ స్వామిని దర్శించుకున్నారు. ధ్వజస్తంభం వద్ద టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చు కున్నారు. ఆలయ పూజారులు భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేశారు.

పోలేశ్వరరావు కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-యద్దనపూడి: మండలంలోని గన్నవరం గ్రామానికి చెందిన మద్దుమాల పోలేశ్వరరావుకు మార్టూరుకు చెందిన హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు. మండల టిడిపి అధ్య క్షులు నల్లపనేని రంగయ్య చౌదరి చేతులు మీదుగా నగదు అందజేశారు. గత పది సంవత్సరాల క్రితం జరిగిన ప్రమాదంలో, కన్ను, కాళ్ళు, చేతులు కోల్పోవడంతో మంచానికే పరిమితమయ్యాడు. దీనికి తోడు కొడుకు కూడా పదో తరగతి చదువుతూ మృతి చెందటంతో, కుటుంబం, అంతా తన భార్య మీద ఆధారపడటంతో కూలి నాలి చేసి ఆమె కుటుంబాన్ని పోషిస్తుంది. ఈ విషయాన్ని గమనించిన మార్టూరు హెల్పింగ్ హాండ్స్ వారు, వారి వద్దకు వెళ్లి పరామర్శించి హెల్పింగ్ హాండ్స్ తరపున రూ.7వేలు ఆర్థిక సాయం, 25కిలోల బియ్యంబస్తా, నిత్యవసర సరుకులు అందజేశారు. కార్యక్రమానికిలో కమిటీ అధ్యక్షులు పఠాన్ ఖాదర్ వలి, కేబుల్ భాష, ప్రధాన కార్యదర్శి పుట్టా అయ్యప్ప స్వామి,షేక్ హబీబా బొల్లాపల్లి పోల్, ఎం.సునీల్, పఠాన్‌వలి, బాబు, యద్దనపూడి కరీం తదితరులు పాల్గొన్నారు.

గంగమ్మ ఆలయంలో చోరీ

విశాలాంధ్ర - సంతమాగులూరు : పుట్టావారిపాలెం ప్రధాన రహదారి పక్కనే ఉన్న గంగమ్మ అమ్మవారి ఆలయంలో దొంగలు పడిన సంఘటన శనివారం తెల్లవారు జామున వెలుగులోకి వచ్చింది. స్థానికులు వివరాలు ప్రకారం ఆలయంలో ఏర్పాటు చేసిన హుండీ పగులగొట్టి అందులో ఉన్న కానుకలను గుర్తు తెలియని దుండగులు దొంగిలించుకెళ్లారని చెప్పారు. శనివారం ఉదయం గుడి వైపు ప్రజలు సంచరిస్తుండగా,ఇనుప గేట్లు తెరచి లోపల ఉన్న హుండీ తాళాలు పెకలించడాన్ని గుర్తించారు. ఈఏడాది మహా శివరాత్రి తర్వాత హుండీని లెక్కింపు చేయలేదని గ్రామస్థులు తెలిపారు. దొంగలు బెడద నుంచి ఆలయాలను పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని పోలీసులకు విజ్ఞప్తి చేశారు.

అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న
ఉపాధ్యాయుడిపై విచారణ కమిటీ

విశాలాంధ్ర-బాపట్ల టౌన్ : అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యాయామ ఉపాధ్యాయుడుపై తక్షణమే స్పందించిన జిల్లా విద్యాశాఖాధికారి పురుషోత్తం విచారణ కొరకు కమిటీని వేశారు.ఉప విద్యాశాఖ అధికారి సురేష్ విచారణ అధికారిగా 15వ తేదీ సోమవారం కర్లపాలెం మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చింతాయపాలెంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులతో విచారణ జరుగుతుందని తెలిపారు.విచారణ కమిటీ ముందు వ్యాయామ ఉపాధ్యాయుని వల్ల నష్టపోయిన ఎన్‌సీసీ క్యాండీడేట్స్, స్పోర్ట్ విద్యార్థులు, ఆటలు పోటీల్లో డబ్బులు ఇచ్చి నష్టపోయిన క్రీడాకారులు, సర్టిఫికెట్లు పొందలేక నష్టపోయిన వారు విచారణ అధికారి ముందు హాజరై వారికి జరిగిన నష్టాన్ని తెలపాలన్నారు. వ్యాయామ ఉపాధ్యాయుడు తన మనుషుల ద్వారా ఎన్‌సీసీ క్యాండీడేట్స్‌కు ఇప్పుడు డబ్బులు పంచి తన తప్పును కప్పి పుచ్చుకునే బలమైన ప్రయత్నాలు చేస్తున్నారని తల్లిదం డ్రులు తెలుపుతున్నారు.

జాతీయ లోక్ అదాలత్‌లో 643 కేసులు పరిష్కారం

విశాలాంధ్ర-రేపల్లె : రాజీమార్గం ద్వారా సత్వరం కేసులు పరిష్కరించవచ్చునని అందుకు అనుగుణంగా రేపల్లె కోర్టులో శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో మొత్తం 643 కేసులు పరిష్కరించడమే కాకుండా రూ.1.13 కోట్లు కక్షిదారులకు క్లైములు క్రింద పరిష్కరించడం జరిగిందని రేపల్లె కోర్టు సీనియర్ సివిల్ జడ్జి మండల న్యాయసేవ అధికార సంస్థ చైర్మన్ ఎన్‌పిడి వెన్నెల తెలిపారు. ఇందులో సివిల్ 44, క్రిమినల్ 599, మొత్తం 643 కేసులు పరిష్కరించి కక్షిదారులకు రూ.1.13 కోట్లు చెల్లించడం జరిగిందని న్యాయ మూర్తి తెలిపారు. ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి సాయి దివ్యశ్రీ వాణి, న్యాయవాదులు లోక్ అదాలత్ సభ్యులు డివిస్ హరికుమార్, యు.శ్రీనివాసరావు, కక్షిదారులు, కోర్టు, పోలీస్ సిబ్బంది, ఆయా బ్యాంకుల మేనేజర్లు పాల్గొన్నారు.

కమలాకర్ కుటుంబ సభ్యులను పరామర్శ

విశాలాంధ్ర - వేమూరు : చంపాడు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పీకా సువార్త (75) అనారోగ్య కారణాలతో గత రెండు రోజుల క్రితం మృతి చెందగా శనివారం ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు సర్పంచ్ సువార్త కుమారుడు కమలాకర్‌ను పరామర్శించారు. తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయనతో పాటు టిడిపి నాయకులు జొన్నలగడ్డ విజయబాబు,గ్రామ సర్పంచి కూచిపూడి రత్నకుమారి ఉన్నారు.

కారంచేడులో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ

విశాలాంధ్ర-కారంచేడు: సామాజిక ఉద్య మాల పితామహుడు, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు కారంచేడు గ్రామంలో శనివారం ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ నిర్వహించారు. ఎంఎస్పీ జిల్లా అధ్య క్షుడు బుడంగుంట్ల లక్ష్మీనరసయ్య మాదిగ మాట్లాడుతూ కారంచేడు పోరాట స్ఫూర్తి తోనే మంద కృష్ణమాదిగ అనేక ఉద్యమాలు చేపట్టారని,ఎస్సీ వర్గీకరణ కోసం 30 ఏళ్లుగా సాగుతున్న పోరాటానికి కారంచేడు మాదిగలు అండగా నిలిచారని పేర్కొన్నారు. ఎమ్మార్పీఎస్ బాపట్ల జిల్లా అధ్యక్షుడు దుడ్డు వందనం మాదిగ మాట్లాడుతూ కారంచేడు బాధిత గ్రామం నుండి అనేక మంది ఉద్యమంలోకి వచ్చారని, జాతీయ, జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిలో నాయకులు తయారయ్యారని తెలిపారు.ఎంఈఎఫ్ బాపట్ల జిల్లా అధ్యక్షుడు వంగేవరపు రమేష్ మాదిగ మాట్లాడుతూ ఉద్యమ చరిత్రలో కీలకమైన కారంచేడు గ్రామంలో ఎమ్మార్పీ ఎస్ జెండా ఆవిష్కరణ ప్రత్యేక ప్రాధాన్యం సంతరించుకుందని, గత 30 సంవత్సరా లుగా కారంచేడు మాదిగపల్లె అందించిన సహకారం భవిష్యత్తులో కూడా కొనసాగుతు oదని తెలిపారు. తరువాత గ్రామస్తులు, యువతతో పాటు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, ఎంఈఎఫ్, ఇతర అనుబంధ సంఘాల నాయకులు కలిసి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో చుండూరు రమేష్ మాదిగ,వేల్పుల శ్యామ్ సుందర్,తేళ్ల ఏరువాక,తేళ్ల పుల్లరాజు,తేళ్ల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్,ఆల్కహాల్‌కు దూరంగా ఉండాలి

– ఎక్సైజ్ సీఐ ఎం.శ్రీరామ్ ప్రసాద్

విశాలాంధ్ర-నిజాంపట్నం : మాదక ద్రవ్యాలు,మద్యం ఆరోగ్యానికి హానిక రమని ప్రజలు వాటికి దూరంగా ఉండాలని నగరం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ ఎం.శ్రీరామ్ ప్రసాద్ సూచించారు.ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన కేర్ కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని కూచినపూడి గ్రామ సచివాలయం వద్ద మాదక ద్రవ్యాల వాడకం,మద్యం సేవించడం వలన వచ్చే అనర్ధాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య రక్షణే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కేర్ కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. డ్రగ్స్ వాడకం, అమ్మకం, కొనుగోలు, రవాణా చేయడం చట్టరీత్యా నేరమని వాటి గురించి ఎవరికైనా సమాచారం ఉంటే కంట్రోల్ రూమ్ నెంబర్ 14405 లేదా నగరం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ నెంబర్ 9490455 599కు తెలియజేయాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని చెప్పారు.అనంతరం ప్రజలచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సమావేశంలో సచివాలయం సిబ్బంది, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, నగరం ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో యూరియా

– జెడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య

విశాలాంధ్ర-నిజాంపట్నం : రైతులకు యూరియా అందుబాటులో ఉంటుం దని జెడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య అన్నారు.శనివారం నిజాంపట్నం పీఏసీఎస్ సొసైటీ,ఆముదాలపల్లి రైతు సేవా కేంద్రంలో యూరియా పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని రైతులకు యూరియా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం పరితపించే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమన్నారు.మంత్రి అనగాని సత్య ప్రసాద్, టీడీపీ నేత అనగాని శివప్రసాద్‌ల చొరవతో మండలంలోని పీఏసీఎస్ సొసైటీలకు అలాగే రైతు సేవా కేంద్రాల్లో యూరియా సమృద్ధిగా అందుబాటులో ఉంటుందని చెప్పారు.మండలానికి యూరియా దఫాలుగా వస్తుందని వచ్చిన యూరియా వచ్చినట్లుగా గ్రామాల్లో వ్యవసాయ సిబ్బంది రైతులకు పంపిణీ చేస్తున్నారని, యూరియా కొరత అనేది లేదన్నారు. మండలంలో యూరియా కొరత తలెత్త కుండా రైతులకు సజావుగా యూరియా అందించేలా వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. కార్యక్రమంలో నిజాంపట్నం పీఏసీఎస్ సొసైటీ అధ్యక్షులు నరేష్ యాదవ్,బీసీ సంక్షేమ సంఘం యువజన బాపట్ల జిల్లా అధ్యక్షులు పచ్చిపట్ల గంగరాజు,టీడీపీ తెలుగు యువత మండల అధ్యక్షుడు పందరబోయిన శ్రీనివాసరావు, సొసైటీ వ్యవసాయ శాఖ సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో 586 కేసులు పరిష్కారం

విశాలాంధ్ర-పర్చూరు : స్థానిక కోర్టు ప్రాంగణంలో శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో 586 కేసులు పరిష్కరి ంచామని సీనియర్ సివిల్ జడ్జి ప్రశాంతి తెలిపారు.వాటిలో సివిల్ కేసులు 13, వివాహ సంబంధమైన కేసులు 4, క్రిమినల్ కేసులు 31,ఎక్సైజ్ కేసులు 13,పెట్టీ కేసులు 525 ఉన్నాయని తెలిపారు. కేసులు పరిష్కారానికి రెండుబెంచీలు ఏర్పాటు చేశామని, మొదటి బెంచి సీనియర్ సివిల్ జడ్జి ప్రశాంతి నేతృత్వంలో జరిగిందని,రెండవది జూనియర్ సివిల్ జడ్జి శాంతి నేతృత్వంలో జరిగి oదని తెలిపారు.సభ్యులుగా జాన్ బాబు,రమేష్ బాబు, సాల్మన్, ధనలక్ష్మి ఉన్నారని తెలిపారు. న్యాయవాదులు సత్యనారాయణ, సుబ్బారావు, శ్రీరమణి ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

లారీ ఢీకొని హోటల్ కార్మికుడి మృతి

విశాలాంధ్ర-దాచేపల్లి :లారీ ఢీ కొని హోటల్లో పని చేసే ఓ కార్మికుడు మృతి చెందిన దుర్ఘటన శనివారం నడికూడి మూలమలుపు వద్ద జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మన్నూర్పాపేటకు చెందిన వంగరి సుకు మార్ (22) ద్విచక్రవాహనంపై వెళ్తుండగా లారీ అతి వేగంగా వచ్చి ఢీకొంది. అతను అక్కడికక్కడే మృతి చెందాడు.

నానో యూరియాపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర-నిజాంపట్నం : వ్యవసాయ రంగంలో వచ్చే నూతన శాస్త్రీయ సాంకేతిక మార్పులు ఆత్మ (వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ) ద్వారా మాత్రమే అందుతుందని మండల వ్యవసాయ అధికారి చుక్కా విజయ రాజు అన్నారు.శనివారం మండల లోని పల్లపట్ల గ్రామంలో నానో యూరియాపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంప్రదాయ యూరియా గుళికలు రూపంలో ఉంటే నానో యూరియా ద్రవ రూపంలో అతి చిన్న రేణువులుగా ఉంటుందని చెప్పారు. ఒక బస్తా యూరియా 500 మిల్లీ లీటర్ల నానో యూరి యాకు సమానం అని తెలిపారు.నానో యూరియా వాడకం ద్వారా ఎరువుల వ్యయం తగ్గిం చుకుని, పంటల ఉత్పాదకతను పెంచుకోవచ్చు అని చెప్పారు.పాల ఉత్పత్తి పెంచే విధానాలు, పశువుల వ్యాధులు నివారణల గురించి పశుసంవర్ధక శాఖ లైవ్ స్టాక్ అసిస్టెంట్ వెంకటేశ్వరరావు వివరించారు.ఈ కార్యక్రమంలో వీఏఏ శ్రీనివాసరావు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

తాగునీరు పరిశుభ్రంగా ఉండాలి

విశాలాంధ్ర- కొల్లూరు : తాగు నీరు పరిశుభ్రంగా లేని పక్షంలో జ్వరాలు ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని డీఎం అండ్ హెచ్ఓ విజయమ్మ అన్నారు. శనివారం ఆమె కొల్లూరు పీహెచ్‌సీని సందర్శించి జ్వర పీడితుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కృష్ణా నదికి వరదలు సంభవించిన నేపథ్యంలో భూగర్భ జలాలు స్థాయి పెరిగి నీటిలో ఇన్‌ఫెక్షన్ ఉండే అవకాశం ఉందన్నారు. ప్రజలు సురక్షితమైన కాచి చల్లార్చిన నీటిని తాగాలని సూచించారు. మండలంలో వైరల్ జ్వరాలు ఉన్నప్పటికీ ఇంటింటి సర్వే ద్వారా జ్వర పీడితులను గుర్తించి వారికి వైద్య సేవలు అందజేస్తున్నామన్నారు. ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతోపాటు, దోమ కాటుకు గురవకుండా రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆర్‌ఎంపీలు జ్వరాలతో వచ్చిన వారికి ప్రాథమిక చికిత్స మాత్రమే అందజేయాలని హెచ్చరించారు.

రౌడీషీటర్లకు సీఐ శేషగిరిరావు కౌన్సెలింగ్

విశాలాంధ్ర - వేటపాలెం : బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడీ ఆదేశాల మేరకు, డీఎస్పీ మోయిన్ సూచనలతో చీరాల రూరల్ సీఐ శేషగిరిరావు శనివారం రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ రౌడీషీటర్లు శాంతియుత జీవనం గడపాలని, గొడవలు, అక్రమ కార్యక్రమాల్లో పాల్గొనరాదని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని, నేరాల్లో పాల్గొంటే పీడీ యాక్ట్ కింద అరెస్ట్ చేస్తామని స్పష్టం చేశారు. కౌన్సెలింగ్ కార్యక్రమంలో ఈపూరుపాలెం ఎస్సై చంద్రశేఖర్, వేటపాలెం ఎస్సై జనార్దన్ పాల్గొన్నారు.

రైతులకు యూరియా పంపిణీ

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : రైతులందరికీ యూరియా అందుతుందని టీడీపీ మండల అధ్య క్షుడు ఎండీ అఫ్జల్ అన్నారు. శనివారం మండలంలోని చందోలు కళ్యాణ మండపంలో రైతులకు ఆయన యూరియా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు యూరియా కొరత లేకుండా ప్రతి రైతుకు సకాలంలో యూరియా అందించే విధంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. రైతుల సంక్షేమం కోసం పరితపించే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ చొరవతో చందోలు, పిట్టలవానిపాలెం, ఖాజీపాలెం, పిఏసిఎస్ సొసైటీలకు అలాగే రైతుసేవ కేంద్రాల్లో యూరియా సమృద్ధిగా అందుబాటులో ఉంటుందని చెప్పారు.నీటి సంఘం డీసీ ఉపాధ్యక్షులు ఇస్మాయిల్,ఆర్బికే అసిస్టెంట్ తులసి,టీడీపీ కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి : ఎమ్మెల్యే ఉగ్ర

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన “ బొల్లా”

విశాలాంధ్ర-పామూరు : తెలుగుదేశం పార్టీ బలోపేతమే ప్రధాన లక్ష్యంగా పనిచేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో విజయాలను సాధించాలని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. పామూరు మండలం టిడిపి అధ్యక్షులుగా నియమితులైన బొల్లా నరసింహారావు శనివారం కనిగిరిలోని అమరావతి గ్రౌండ్‌లో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడే ప్రతి ఒక్కరికి తప్పకుండా గుర్తింపు లభిస్తుందన్నారు. శ్రమించిన వారికి ఎప్పటికప్పుడు తగిన గౌరవం తెలుగుదేశం పార్టీ ఇస్తుందన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త నిబద్ధతతో కృషి చేసి గ్రామ స్థాయిల నుంచి బలమైన పార్టీ నిర్మాణం ఏర్పడితేనే రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ విజయ పథంలో దూసుకుపోతుంది అని తెలిపారు. నూతన నాయకత్వం గ్రామస్థాయి నుండి కమిటీలు ఏర్పాటుచేసి కార్యకర్తలలో నూతన ఉత్సాహాన్ని తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా మండల నాయకత్వంపై ఉందన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ యాదవ రమా శ్రీనివాస్, పీఏసీఎస్ అధ్యక్షులు ఉప్పలపాటి హరి బాబు, పట్టణ టీడీపీ ఉపాధ్యక్షులు ఇర్రి కోటిరెడ్డి, తెలుగు యువత అధ్యక్షులు మెంటా నరసింహారావు, నియోజకవర్గం అధ్యక్షులు పందిటి హరీష్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ గౌస్ బాషా (నబిషు)నొసం నాగేంద్రచారి, నీటి సంఘం అధ్యక్షులు పాలపర్తి రమణయ్య,అంచూరి వెంకట్ రెడ్డి , సోమిశెట్టి శ్రీనివాసులు పాల్గొన్నారు.

రాజీ మార్గమే రాజమార్గం : జూనియర్ సివిల్ జడ్జి

- డా॥. వి లీలా శ్యాం సుందరి
జాతీయ లోక్
ఆధాలత్ విజయవంతం

విశాలాంధ్ర-సింగరాయకొండ : దేశ వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ జరుగుతున్న నేపథ్యంలో ప్రకాశం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు శనివారం సింగ రాయకొండ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జూనియర్ సివిల్ జడ్జి డాక్టర్.వి. లీలా శ్యాంసుందరి ఈ సందర్భంగా మాట్లాడుతూ వివాదాలను పరస్పర సమ్మతితో పరిష్కరించుకునేందుకు ఇదొక సమర్థవంతమైన వేదిక అని, సంవత్సరం మొత్తం మీద నాలుగు సార్లు మాత్రమే జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను కక్షదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదే విధంగా న్యాయవ్యవస్థపై ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించేలా, త్వరితంగా, సులభంగా న్యాయం అందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. సింగరాయకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు సన్నె బోయిన శ్రీనివాసులు అధ్యక్షత వహించగా, కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి బి.వెంకటే శ్వర్లు, జాయింట్ సెక్రెటరీ పి.సంజీవరెడ్డి, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది వివిధ కేసులకు సంబంధించి రాజీ ప్రయ త్నాలు జరిపి, పరిష్కారాలు పొందేం దుకు వచ్చిన కచ్చిదారులు పాల్గొ న్నారు. కార్యక్రమానంతరం మధ్యా హ్నం అల్పాహారం అందజేశారు.

రసాయన ఎరువులతో నేలలు చౌడు భూమిగా మారతాయి

విశాలాంధ్ర-అర్ధవీడు : రసాయన ఎరువులు ఎక్కువగా వాడడం వలన నేలలు చౌడుగా మారాయని ఇంచార్జ్ మండల వ్యవసాయ అధికారి జి శివ గంగ ప్రసాద్ అన్నారు. శనివారం అర్ధవీడు మండలంలోని వెలగలపాయ గ్రామంలో ఆత్మ వారి ఆధ్వర్యంలో నేల సంతాన ఉత్పత్తి కార్యక్రమం మీద రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం సాగు చేసే నేలలు నిస్సారంగా మారి పంట దిగుబడులు తగ్గిపోవడానికి కారణం అవుతున్నాయి. దీని గల ముఖ్య కారణం రసాయన ఎరువులు ఎక్కువగా వాడడం వలన నేలలు చౌడుగా మారడం జరిగింది. దీని ప్రత్యామ్నాయంగా రైతులు తప్పనిసరిగా పచ్చిరొట్ట ఎరువులైన జనులు, జీలుగలు , పిల్లపెసరలు పంట వేసే ముందు వేసుకొని 50 నుంచి 60 రోజుల కాల పరిమితిలో భూమిలో కలియదున్నాలి. దీనివలన నాలుగు నుంచి ఐదు టాక్టర్ల పశువుల ఎరువుతో సమానం. ఇలా చేయడం వలన మొక్కలు కావలసిన సూక్ష్మ దాతు పోషకాలు కూడా మొక్కలకు సమృద్ధిగా అంది పంట దిగుబడి పెరగడానికి దోహదపడుతుంది. అదేవిధంగా పత్తి పంట విత్తుకునే ముందు రైతులు తప్పనిసరిగా మెగ్నీషియం సల్ఫేట్ ఒక ఎకరంనకు 5-10 కిలోలు చొప్పున ఆఖరి దుక్కిలో వేసుకోవాలని రైతులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీఏఏ బాలేశ్వరయ్య మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

భక్తులకు తప్పిన ప్రమాదం

విశాలాంధ్ర - గిద్దలూరు : నల్లమల అడవిలో వెలిసిన నెమలిగుండ్ల రంగనాయక స్వామిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులపై కొండరాళ్లు విరిగి పడిన సంఘటనలో ప్రమాదం తప్పింది. శనివారం నల్లమలలోని నెమలిగుండ్ల రంగనాయక స్వామి ని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులపై కొండ రాళ్లు విరిగిపడ్డాయి. ఈ సంఘటన గురించి కార్యనిర్వహణ అధికారి మల్లవరపు నాగయ్య వివరిస్తూ జేపీ చెరువు సమీపంలో ఉన్న రంగనాయక స్వామి దేవస్థానాన్ని వివిధ ప్రాంతాల నుండి భారీగా ప్రతి శనివారం తరలివచ్చి మొక్కుబడులు సమర్పించడం జరుగుతుందని తెలిపారు. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు గుండ్లకమ్మ పారుతుందని కొండల్లో నీటి వల్ల సల్లుడిసిన పెద్ద రాళ్లు భక్తులు వస్తున్న సమయంలో విరిగి రోడ్డుపైకి వచ్చాయని ఆ సమయంలో భక్తులు ఎక్కువగా లేకపోవడంతో ప్రమాదం తప్పిందన్నారు. లచ్చమ్మ వనం నుండి రంగనాయక స్వామి దగ్గరకు వెళ్లే సిమెంటు రోడ్డు పరిధిలో కొండ ఎత్తు 100 అడుగులు ఉన్నాయని పైన రాళు సడలి కింద రాళ్లు పడ్డాయి అన్నారు. ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చి మధ్యాహ్నం నుండి భక్తులకు దర్శనాన్ని నిలిపివేసినట్లు తెలిపారు.

ఇంద్రభూపాల్, వెంకటరెడ్డిలకు సన్మానం

విశాలాంధ్ర-వెలిగండ్ల : నూతనంగా మండల అధ్యక్షులుగా ఎన్నిక కాబడిన కేలం ఇంద్ర భూపాల్ రెడ్డిని, మాజీ మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకట రెడ్డిని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ఘనంగా సన్మానించారు. శనివారం కేఎస్ఎస్ సభ్యుల సమావేశానికి వచ్చిన ఆయన మాట్లాడుతూ మాజీ మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి సమర్థ వంతంగా తన పదవీకాలంలో మండలలోని ప్రజలు అందరికీ అందుబాటు లో ఉంటూ పార్టీ అభివృద్ధి కొరకు కృషి చేశారని తెలిపారు. ఈ క్రమంలో నూతనంగా ఎన్నిక కాబడిన ఇంద్రభూపాల్ రాబోయే రోజుల్లో పార్టీలో బేధాభిప్రాయాలు రాకుండా సమర్ధవంతంగా నిర్వహిస్తారని తెలిపారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు మండల పార్టీ కార్యాలయంలో సన్మానించారు.

‘చుండూరి’ని కలసిన వై వి గౌతమ్ అశోక్

విశాలాంధ్ర - ఒంగోలు : వైసీపీ ఒంగోలు నియో జకవర్గం సమన్వయకర్త చుండూరి రవి బాబుని వైసీపీ రాష్ట్ర బూత్ కమిటీ ప్రధాన కార్యదర్శి వైవి గౌతమ్ అశోక్ మర్యాదపూర్వకంగా కలిశారు.తన పేరును రాష్ట్ర పార్టీకి సూచించి, ఈ పదవి రావడానికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపి సన్మానం చేశారు. ఈ సందర్భంగా చుండూరి రవి మాట్లాడుతూ ఒంగోలు నియోజకవర్గం లో అందర్నీ కలుపుకొని పార్టీని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలియజేశారు. ఒంగోలు నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ బూతుల్లో కమిటీల మీద దృష్టి కేంద్రీకరించి పూర్తిస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలను సూచించారు.ఈ సందర్భంగా వై వి గౌతమ్ అశోక్‌తో పాటు తన సోదరుడు అభిలాష్ యాదవ్, కంచర్ల సురేష్, ఎం యశ్వంత్, రఘురాం కాశిలతో కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

మానవసేవే మాధవసేవ : తుళ్లూరి

విశాలాంధ్ర-పెద కూరపాడు: మానవ సేవే మాధవసేవ అని, ఏ ఒక్కరు ఆకలితో ఉండకూడదనే లక్ష్యంతోనే మిగిలిన ఆహారాన్ని సేకరిస్తున్నామని జన చైతన్య సమితి కార్యదర్శి తుళ్లూరి సాంబశివ రావు అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడులోని పట్టాభి రామ చంద్రస్వామి (బొమ్మల గుడి రామాలయం) దేవాలయం నిర్మాణం జరిగి 100 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో 300 మందికి పైగా భోజనాలు మిగిలిపోయాయని ఆలయ కమిటీ ప్రతినిధి కొర్లకుంట శ్రీనివాసరావు జన చైతన్య సమితి ప్రతినిధులకు చరవాణి ద్వారా సమాచారం ఇచ్చారు. ఈ విషయం తెలుసుకున్న జన చైతన్య సమితి ప్రతినిధులు దాసరి విజయ్ బెన్నిబాబు,తుళ్లూరి సాంబశివరావు,బెజ్జం నాగేశ్వరరావు,కమ్మంపాటి కోటేశ్వరరావులు టాటా ఏసీ వాహనాన్ని తీసుకువెళ్లి మిగిలిన ఆహారాన్ని సేకరించి గుంటూరులోని ప్రభుత్వ వైద్యశాల వద్ద,మార్కెట్ సెంటర్లతో పాటు పెదకాకాని సమీపంలోని పుచ్చలపల్లి సుందరయ్య కాలనీలో శనివారం మిగిలిన భోజన పదార్థాలను పంపిణీ చేశారు. జనచైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి విజయ్ బెన్నిబాబు మాట్లాడుతూ ఏఫంక్షన్లో నైనా ఆహారం మిగిలి ఉంటే సమాచారం ఇస్తే ఆ ఆహారాన్ని సేకరించి వృధా కాకుండా పేదలకు పెడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో కొర్లకుంట బ్రహ్మం (సింహం), తదితరులు ఉన్నారు.

కలెక్టర్‌ను కలసిన బాపట్ల జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

విశాలాంధ్ర-బాపట్ల టౌన్ : బాపట్ల జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్‌ని అసోసియేషన్ సభ్యులు,అధ్యక్ష కార్యదర్శులు బొద్దు కూరి ధనరాజు, గోపిశెట్టి రాఘవేంద్రరావు కలసి పూల బొకే అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.బాపట్ల జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్‌కు అనుబంధంగా బాపట్లలో ఎంతోకాలంగా పని చేస్తున్నదని ఆయనకు తెలిపారు. అసోసియేషన్ అధ్యక్షులు బొద్దుకూరి ధనరాజు మాట్లాడుతూ 2019వ సంవత్సరంలో రిజిస్టర్ కాబడి కార్యకలాపాలు కొనసాగిస్తున్నామని నూతన కలెక్టర్‌కి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప్పాల శ్రీనివాసరావు, కోటిపల్లి మురళి, చీమలదీన్నె నారాయణ, సృజన్ పాల్,రెడ్డి సుబ్బారావు, శీలం సాగర్, పరిశా వెంకట్, జంగం దాసు, కొండే పోగు చంటి, కాగిత కిరణ్ కుమార్, ఆడే రవి తేజ, కాంద్రు సురేష్, పసుమర్తి చైతన్య, జిడుగు బాల కోటేశ్వరరావు అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

కలెక్టర్‌ను కలసిన చిన్నగంజాం తహసీల్దార్

విశాలాంధ్ర-చిన్నగంజాం : బాపట్ల నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ వాసుదేవ వినోద్ కుమార్‌ను చిన్నగంజాం తహసీల్దార్ జీవిగుంట ప్రభాకరరావు శనివారం కలెక్టర్ చాంబర్‌లో మర్యాదపూర్వకంగా బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

కేరల్ అర్బన్ కాన్‌క్లేవ్‌కు హాజరైన మేయర్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: కేరళ రాష్ట్రంలోని కోచిలో ఈ నెల 12-13 తేదీలలో జరుగ తున్న అర్బన్ కాన్‌క్లేవ్ లో దేశవ్యాప్తంగా నిర్వహించిన వివిధ రాష్ట్రాల కార్పోరేషన్ల మేయర్లు, కమిషనర్లు, పట్టణాభివృద్ధి నిపుణులు పాల్గొని, నగర పాలక సంస్థలలో, పట్టణాలలో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పన పై చర్చించారు. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి కేవలం ఇద్దరు మేయర్లకు మాత్రమే ఆహ్వానం అందింది. వారిలో గుంటూరు నగర మేయర్ కోవెలమూడి రవీంద్రతో పాటు విశాఖ పట్నం మేయర్‌కు ఆహ్వానం అందింది. మేయర్ కోవెలమూడి రవీంద్ర పాల్గొని గుంటూరు నగరంలో అమలు చేస్తున్న వినూత్న ప్రాజెక్టులు, పౌరసేవల డిజిటలైజేషన్, మౌలిక వసతుల అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై ప్రత్యేకంగా ప్రసంగించారు. ఈ అర్బన్ కాన్‌క్లేవ్‌లో దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల మున్సిపల్ మేయర్లు, కమిషనర్లు, పట్టణాభివృద్ధి నిపుణులు పాల్గొని, నగర పాలక సంస్థలు, పట్టణాల అభివృద్ధి, స్మార్ట్ సిటీ మోడల్స్, పచ్చదనం, పారదర్శక పరిపాలన, పౌర సేవల డిజిటలైజేషన్, ప్రజలకు మెరుగైన సేవలు అందించుట పై చర్చించారు.

భారీ వర్షం.. రాకపోకలకు అంతరాయం

విశాలాంధ్ర-మాచర్ల: పట్టణంలో శనివారం భారీ వర్షం కురిసింది. సుమారు గంటపాటు కురిసిన వర్షానికి పాత మాచర్ల, రైల్వే రోడ్డు, నెహ్రూ నగర్, 13వ వార్డు ప్రాంతాలలో వర్షపు నీరు భారీగా రోడ్లపై పారింది. రైల్వే రోడ్డులో వర్షపు నీరు అధికంగా నిలబడటంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. ఇదే వర్షం మండల పరిధిలోని పలు గ్రామాలలో కురవటంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల సకాలంలో వర్షం కురవడం లేదని ఎదురు చేసిన రైతులకు శనివారం కురిసిన వర్షం వరి, మిర్చి పంట పొలాలకు ఉపయోగకరంగా మారింది.

ఎరువులు సరఫరాపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

● కలెక్టర్ వినోద్ కుమార్

విశాలాంధ్ర - బాపట్ల : యూరియా సరఫరాపై వ్యవసాయ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ వాసుదేవ వినోద్ కుమార్ పేర్కొన్నారు.శనివారం జిల్లా కేంద్రంలో ఉన్న వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో ఉన్న మార్క్‌ఫెడ్ స్టాక్ స్టోర్ చేసే అవేజ్ గౌడౌన్‌ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు ఇంత వరకు ఎంత యూరియా వచ్చింది, రైతు సేవా కేంద్రాలకు, పిఏసీఎస్, డిసిఎమ్ఎస్‌లకు ఎంత యూరియా పంపించారు, గతేడాదికన్నా ఎక్కువ వచ్చిందా,తక్కువ వచ్చిందా, ఎంత నిల్వ ఉంది,యూరియా పంపిణీలో ఏమైనా సమస్యలు ఉన్నాయా తదితర వివరాలను వ్యవసాయ అధికారులను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.అవేజ్ గౌడౌన్ నుంచి రైతు సేవా కేంద్రాలకు, పిఏసీఎస్, డిసిఎమ్ఎస్‌లకు యూరియా పంపించడంపై దృష్టి సారించాలన్నారు.సీఎంఏఐడి యాప్ ద్వారా రైతులకు యూరియాను అందజేయాలని, రైతులు యూరియా కొనుగోలులో ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే లేదా అధిక ధరల అమ్మకాలకు సంబంధించి రైతులు వ్యవసాయ అధికారులకు ఫిర్యాదు చేయాలని రైతులకు సూచించారు. ఎరువుల కోసం వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలకుండా చూడాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఆర్‌డిఓ గ్లోరియా, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యేలు వేగేశన,కొండయ్య

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్ల జిల్లా నూతన కలెక్టర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన డాక్టర్ వినోద్ కుమార్‌ని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ,చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందజేసి స్వాగతం పలికారు.

నూతన కలెక్టర్‌కు అభినందనలు

విశాలాంధ్ర-కొల్లూరు : బాపట్ల జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ వి. వినోద్‌కుమార్‌ను మండలపరిధిలోని దోనేపూడికి చెందిన యాక్ట్ ప్రతినిధులు ప్రత్యేకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. శనివారం బాపట్ల కలక్టరేట్‌లో జిల్లా నూతన కలెక్టర్‌గా నియమితులైన వినోద్ కుమార్‌ను కలసిన అంబేడ్కర్ చారిటబుల్ ట్రస్ట్ (యాక్ట్) చైర్మన్ ఆళ్లమూడి ప్రభాకరరావు, ట్రస్ట్ ప్రతినిధి ఈపూరి ప్రేమ్‌కుమార్‌లు ఆయనకు పుష్ప గుచ్ఛాలను, రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ చిత్రపటాన్ని అందజేశారు. జిల్లాను అభివృద్ధి పథంలో నూతన కలెక్టర్ నడిపించాలని కోరారు. యాక్ట్ సంస్థ చేపడుతున్న కార్యక్రమాల గురించి ఆయనకు వివరించారు.

కలెక్టర్‌ను కలసిన ఏపీఓల అసోసియేషన్ కమిటీ

విశాలాంధ్ర-ఒంగోలు: ప్రకాశం జిల్లా కలెక్టర్‌గా నూతనంగా విధులలో చేరిన జిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్ వారిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన ప్రకాశం జిల్లా ఏపీఓల అసోసియేషన్ కమిటీ,ఈ కార్యక్రమంలో అసోసి యేషన్ అధ్యక్షులు జీవరత్నం, ఉపాధ్యక్షులు కొండయ్య, జాయింట్ సెక్రెటరీ ధనుంజయ వర్మ, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ వెంకటేశ్వర్లు, నాగరాజు,గురువర కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పూజారి కుటుంబానికి అండగా గ్రామస్తులు

విశాలాంధ్ర - బేస్తవారిపేట : మండలంలోని పందిళ్ళపల్లి గ్రామంలో పూజారి గురునాథ్ శర్మ మృతి చెందగా గ్రామస్తులందరు కలిసి పూజారి కుటుంబానికి అండగా నిలిచారు. గ్రామ పెద్దల ఆదేశాల మేరకు గ్రామంలో సుమారు రూ. 2,87,000 లు చందాలు వసూలు చేసి ఆ డబ్బును పూజారి కుటుంబ సభ్యులకు అందజేసి అండగా నిలిచారు. గ్రామాన్ని నమ్ముకున్న పూజారికి గ్రామస్తులు అండగా నిలిచిన తీరును చూసి ఇరుగుపొరుగు గ్రామాల వారు పందిళ్ళపల్లి గ్రామ వాసులను ప్రశంసించారు.

భైరవకోనలో భక్తుల సందడి

విశాలాంధ్ర-సీఎస్ పురం : జిల్లాలో ప్రసిద్ధిగాంచిన శైవ పుణ్యక్షేత్రం పర్యటక కేంద్రం భైరవకోనను శనివారం భక్తులు సందర్శించి పూజలు చేశారు రెండవ శనివారం కావడంతో శ్రీభాష్యం స్కూల్ బద్వేల్ విద్యార్థులు ప్రత్యేక వాహనంలో భైరవకోన చేరుకొని జలపాతాన్ని వీక్షించి జలపాతం వద్ద స్నానాలు చేస్తూ సందడి చేశారు. ఈ సందర్భంగా ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ ముప్పాళ్ళ శ్యాంసుందర్‌రాజు, ఆలయ కార్యనిర్వహణాధికారి డి.వంశీ కృష్ణారెడ్డి సూచనల మేరకు ఆలయ సిబ్బంది అన్ని విధాల సౌకర్యాలు కల్పిం చారు. అనంతరం భక్తులు, పాఠశాల విద్యార్థులు భైరవ వేశ్వర స్వామి, త్రిముఖ దుర్గమాంబ అమ్మవారిని, శివలింగాలను దర్శించుకొని పూజలు నిర్వ హించి మొక్కులు తీర్చుకున్నారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు గోత్ర నామాలతో ఆశీర్వదించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ ముప్పాళ్ళ శ్యాంసుందర్ రాజు, ముప్పాళ్ళ పవన్, ఆలయ అర్చకుల బృందం, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.